




# రాయల్ జర్నలిజం

RNI : APBIL/2023/86665

ద్విభాషా దినపత్రిక

ROYAL JOURNALISM

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 23 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | 5 ఆదివారం మే 2024 | పేజీలు : 8 వెల :రూ 2-00

GUNTUR | VOL-01 | ISSUE -23 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 5 SUNDAY MAY 2024 | PAGES : 8 | Rs :2-00


## సందేశ్‌ఖాలీ ఘటనలు.. భాజపా ముందస్తు కుట్ర: మమతా బెనర్జీ




కోల్‌కతా: పశ్చిమ బెంగాల్‌లో వెలుగుచూసిన సందేశ్‌ఖాలీ వ్యవహారం లో కొత్త కోణాన్ని అధికార టీఎంసీ తెరపైకి తీసుకొచ్చింది. ఇదంతా లోక్‌సభ ఎన్నికల ముందు పశ్చిమ బెంగాల్ ప్రతిష్టను దెబ్బతీసేందుకు భాజపా పన్నిన కుట్రేనని ఆరోపిస్తూ..సామాజిక మాధ్యమాల్లో ఓ వీడియోను పోస్ట్ చేసింది. అందులో తననుతాను భాజపా సందేశ్‌ఖాలీ మండలాధ్యక్షుడిగా పరిచయం చేసుకున్న ఓ వ్యక్తి.. ఈ ఘటనల వెనక ప్రతిపక్ష నేత సువేందు అధికారి హస్తం ఉందని ఆరోపించాడని తెలిపింది. టీఎంసీ అధినేత్రి, సీఎం మమతా బెనర్జీ సైతం ఈ ఘటనలు కమలం పార్టీ ముందస్తు ప్రణాళికలేనని ఆరోపించారు.“సువేందునే స్వయంగా సందేశ్‌ఖాలీ ప్రాంతంలోని ఓ ఇంట్లో ఆయుధాలు పెట్టారు. వాటిని కేంద్ర సంస్థలు స్వాధీనం చేసుకున్నట్లు చూపించారు” అని ఆ వ్యక్తి వీడియోలో ఆరోపించాడు. బెంగాల్, సందేశ్‌ఖాలీ పరువు తీసేందుకే కొంతమందికి డబ్బులు చెల్లించి మరీ సామూహిక అత్యాచారాల తప్పుడు కథనాన్ని సృష్టించారని సువేందుపై తృణమూల్ కాంగ్రెస్ మండిపడింది. మోదీ-షా, కేంద్ర సంస్థలు, వారి మిత్రపక్షాల పన్నాగం బట్టబయలైందని పేర్కొంది.“సంబంధిత ఘటనలను భాజపా ముందస్తుగానే పకడ్బందీగా ప్లాన్ చేసింది. ఇప్పుడు నిజం బయటకు వచ్చింది. నేను చాలాకాలంగా ఇదే చెబుతున్నాను. దేశ చరిత్రలో కేంద్రంలోని పాలకపక్షం.. మొత్తం రాష్ట్రాన్ని, దాని ప్రజలను కించపరిచేందుకు ప్రయత్నించిన దాఖలాలు లేవు. ప్రధాని నరేంద్రమోదీ సందేశ్‌ఖాలీపై అనేక సందేశాలు ఇచ్చారు. కానీ, గవర్నర్ లైంగిక వేధింపుల ఆరోపణల విషయంలో మాత్రం మౌనంగా ఉన్నారు” అని మమతా విమర్శించారు. ఈ ఆరోపణలపై భాజపా నేత, పార్టీ అధికార ప్రతినిధి శంకుదేబ్ పాండా స్పందిస్తూ.. సందేశ్‌ఖాలీ ఘటనలను ఎదుర్కొనేందుకు వేరే దారి లేక తప్పుడు వీడియోను అప్‌లోడ్ చేసిందన్నారు.

## రాయ్‌బరేలీలో రాహుల్ భారీ తేడాతో ఓడిపోతారు: అమిత్ షా



గాంధీనగర్: వయనాడ్, రాయ్‌బరేలీ స్థానాల నుంచి ఎన్నికల్లో పోటీ చేస్తున్న రాహుల్ గాంధీ రాయ్‌బరేలీలో భారీ తేడాతో ఓడిపోతారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా శనివారం అన్నారు.గుజరాత్‌లోని ఛోటాడేపూర్ జిల్లాలోని బోడెలి పట్టణంలో పార్టీ నిర్వహించిన సభలో పాల్గొన్న ఆయన రాహుల్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ప్రజలనుద్దేశించి ప్రసంగించిన షా దళితులు, గిరిజనులు, వెనకబడిన తరగతుల కోసం ఉద్దేశించిన కోటాను ప్రతిపక్ష ఇండియా కూటమి దోచుకుంటోందని ఆరోపించారు.“రాహుల్ గాంధీ అమేఠీలో ఓడిపోయినప్పుడు వయనాడ్ వెళ్లారు. ఈసారి వయనాడ్ నుంచి కూడా ఓడిపోతాననే భయంతో ఆయన రాయ్‌బరేలీలోనూ పోటీ చేస్తున్నారు. రాహుల్ మీకు నా సలహా ఏంటంటే సమస్య మీరు పోటీ చేసే స్థానాల్లో లేదు. మీలో ఉంది. కాబట్టి రాయ్‌బరేలీలో కూడా భారీ తేడాతో ఓడిపోతారు.”అని అమిత్ షా వ్యాఖ్యానించారు.మరోసారి మోదీని గెలిపిస్తే రిజర్వేషన్లను రద్దు చేస్తారంటూ కాంగ్రెస్ అబద్ధపు ప్రచారాలు చేస్తుందని షా మండిపడ్డారు. భాజపా అధికారంలో ఉన్నంతవరకు రిజర్వేషన్లను ఎవరూ తొలగించలేరని పేర్కొన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం 4 శాతం కోటాను దోచుకొని ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు కల్పించిందన్నారు. ప్రతిపక్షాలు అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు కేటాయించిన కోటాను లాక్కొని ముస్లింలకు ఇస్తారని కేంద్రమంత్రి మండిపడ్డారు. రిజర్వేషన్లను లాక్కున్నవారే మోదీపై ఆరోపణలు చేస్తున్నారని ఆయన అన్నారు. అయోధ్యలో రామమందిర నిర్మాణాన్ని అడ్డుకునేందుకు కాంగ్రెస్ ప్రయత్నించిందని, జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దును వ్యతిరేకిస్తోందని షా దుయ్యబట్టారు. కాంగ్రెస్ ఆదివాసీ వ్యతిరేకి అని, అందుకే దాదాపు 70 ఏళ్లుగా గిరిజన సామాజిక వర్గానికి చెందిన ఏ ఒక్కరినీ దేశ అధ్యక్షుడిగా నియమించలేదని షా పేర్కొన్నారు. ప్రధాని మోదీ తొలిసారిగా గిరిజన మహిళ ద్రౌపది ముర్మును రాష్ట్రపతి స్థానంలో కూర్చోబెట్టారని తెలిపారు.“ఒకప్పుడు పాకిస్థాన్ నుంచి చొరబాటుదారులు దేశంలో తరచూ బాంబుపేలుళ్లకు పాల్పడేవారు. అయినా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నడూ చర్యలు తీసుకోలేదు. ప్రధాని మోదీ తన పదేళ్ల పాలనలో దేశం నుంచి ఉగ్రవాదాన్ని నిర్మూలించారు” అని కేంద్ర మంత్రి అన్నారు.

## ‘భారత్ తలుపులు తెరిచే ఉన్నాయి’.. బైడెన్ వ్యాఖ్యలపై జైశంకర్ కౌంటర్!



దిల్లీ: విదేశీ వలసదారులను తమ దేశంలోకి అనుమతించేందుకు భారత్ భయపడుతుందని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ పేర్కొన్న విషయం తెలిసిందే.చైనా, రష్యా, జపాన్‌లదీ అదే పరిస్థితి అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. ఈ క్రమంలోనే బైడెన్ వ్యాఖ్యలను భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్.జైశంకర్ తీవ్రంగా ఖండించారు. భిన్న సమాజాలకు చెందిన పౌరుల కోసం భారత్ తలుపులు ఎల్లప్పుడూ తెరిచే ఉన్నాయని ఓ వార్తా సంస్థతో మాట్లా డుతూ పేర్కొన్నారు. అదేవిధంగా దేశ ఆర్థికవ్యవస్థ కుంటుపడటం లేదని స్పష్టం చేశారు.“భారత్ చాలా ప్రత్యేకమైన దేశం. వాస్తవానికి ప్రపంచ చరిత్రలోనే ఎటువంటి దాపరికం లేని సమాజం. వివిధ దేశాల నుంచి వ్యక్తులు ఇక్కడికి వస్తారు. వారి కోసం దేశం తలుపులు ఎల్లప్పుడూ తెరిచే ఉన్నాయి. వారికి సదా స్వాగతం పలుకుతున్నాయి” అని జైశంకర్ తెలిపారు. ఈసందర్భంగా ‘పౌరసత్వ సవరణ చట్టాన్ని ’ ప్రస్తావిస్తూ.. వేరే దేశాల్లో కష్టాల్లో ఉన్న ప్రజలు భారత్‌లోకి అడుగుపెట్టేందుకు ఈ చట్టం అవకాశం కల్పించిందని తెలిపారు. దేశ స్వాగతపూర్వక ధోరణిని ఇది చాటుతోందన్నారు.అమెరికాలోని విశ్వవిద్యాలయాల్లో కొనసాగుతున్న ఇజ్రాయెల్ వ్యతిరేక నిరసనల గురించి మాట్లాడుతూ.. పాశ్చాత్య మీడియాలోని ఓ వర్గం ఈ అంశం కవరేజీలో పక్షపాతం ప్రదర్శిస్తోందని విమర్శించారు. ఇది సైద్ధాంతికపరమైన చర్యేనని, నిష్పాక్షిక రిపోర్టింగ్ కాదన్నారు. ప్రపంచ పరిణామాలను రూపొందించాలని ఈ వర్గం కోరుకుంటోందని, ఈ క్రమంలోనే దిల్లీని కూడా లక్ష్యంగా చేసుకుంటోందని ఆరోపించారు. ఇదిలా ఉండగా.. మిత్ర దేశాలైన భారత్, జపాన్‌లను తక్కువ చేసేలా బైడెన్ చేసిన వ్యాఖ్యలపై శ్వేతసౌధం ఇప్పటికే వివరణ ఇచ్చింది. ఆయనకు ఆయా దేశాలపై అమితమైన గౌరవం ఉందని, ఆ వ్యాఖ్యలు విశాల దృక్పథంతో చేసినవని పేర్కొంది.

## రాజకీయాల్లో కొత్త ట్రెండ్ సెట్ చేసిన ఏపీ సీఎం వైఎస్ జగన్



అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నికల యుద్ధం హోరాహోరీగా కొనసాగుతుంది. గతానికి భిన్నంగా ఏపీలో కొనసాగుతున్న ఎన్నికల యుద్ధంలో ఇప్పుడు అందరూ ప్రధానంగా ఒక అంశం పైన చర్చించుకుంటున్నారు.జాతీయ రాజకీయ వర్గాలలో కూడా సీఎం జగన్ కు సంబంధించి ఒక అంశం కీలకంగా అందరిని ఆకట్టుకుంటుంది. అదే జగన్ ఎన్నికల ప్రచార వ్యూహం..

**ఎన్నికల్లో అభ్యర్థులపైనే పార్టీల భవితవ్యం.. కానీ :** సహజంగా ఎన్నికలు జరిగే సమయంలో ఆయా నియోజకవర్గాలలో గెలుపు కోసం పార్టీలు నిలబెట్టే అభ్యర్థుల పైనే ఆధారపడి ప్రధానంగా ఆయా పార్టీల భవితవ్యం ఉంటుంది. ఏ నియోజకవర్గానికి వెళ్లి ప్రచారం చేసినా అభ్యర్థి ఎలాంటివాడు? అభ్యర్థికి అవకాశం ఇస్తే ఏం చేయగలడు? వంటి అంశాలనే ప్రధానంగా తీసుకుని పార్టీకి సంబంధించిన ప్రధాన నాయకులు కూడా మాట్లాడుతారు. మీ అభ్యర్థిని చూసి ఓటేయాలని స్థానిక ప్రజలకు విజ్ఞప్తి చేస్తారు.

**కొత్త ట్రెండ్ సెట్ చేసిన జగన్ :** కానీ ఏపీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి అందుకు భిన్నంగా కొత్త ట్రెండ్ ని సెట్ చేశారు. రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా, ఏ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం చేసినా అభ్యర్థికి సంబంధించిన విషయాలను చెప్పడం పైన ఆయన ఫోకస్ చేయడం లేదు. మీ బిడ్డ జగన్ అందించిన సంక్షేమం చూసి ఓటెయ్యండి అని అడుగుతున్నారు.

**ఏపీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులకు ప్రాధాన్యత లేదు :** గత ఐదేళ్లుగా మీ బిడ్డ మీకు అందించిన అనేక పథకాలను చూసి ఓటెయ్యండి అని. మీ బిడ్డగా నన్ను ఆశీర్వదిస్తూ, ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యండి అని ప్రచారం చేస్తున్నారు. ఎన్నిక ఎక్కడ జరిగిన అభ్యర్థి ప్రధానమైన వ్యక్తి. కానీ ప్రస్తుతం ఏపీలో వైసీపీలో మాత్రం అభ్యర్థికి ప్రాధాన్యత లేదు. ఐదేళ్లపాటు ప్రజలకు అందించిన సంక్షేమం మాత్రమే ప్రధానం. అందుకు కారణమైన జగన్ మాత్రమే ప్రధానం.

**రాష్ట్రవ్యాప్తంగా జగన్ ప్రచారంపై ఆసక్తి :** సంక్షేమ మంత్రంతో ప్రజాక్షేత్రంలోకి వెళుతున్న జగన్ తన పైన నమ్మకంతో మళ్ళీ ఓటేయాలని కోరడం రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తికరంగా మారింది. ఇక జగన్ పాలనలో కూడా ప్రజలు ఫలానా సమస్య అని చెప్పుకుని ఏ ఎమ్మెల్యే దగ్గరకు వెళ్లాల్సిన పరిస్థితి చాలా అరుదుగా కనిపించింది. ఎలాంటి సమస్య వచ్చినా, ముందుగా ప్రజలు వాలంటీర్ దృష్టికి తీసుకొచ్చి ఆపై తమ వార్డు లేదా గ్రామ సచివాలయాల్లో పరిష్కరించుకుంటున్నారు. దీంతో ఆ నియోజకవర్గం ఎమ్మెల్యే వరకు వెళ్లాల్సిన పరిస్థితి రాలేదు. అంటే వాలంటీర్ వ్యవస్థ ఇటు ప్రభుత్వానికి అటు ప్రజలకు మధ్య అనుసంధానంగా నిలిచిందనే చెప్పాలి.

**వన్ మ్యాన్ ఆర్మీగా జగన్ :** వన్ మాన్ ఆర్మీ గా జగన్ వైసిపి ని నడిపించడం రాజకీయాల్లో జగన్ సృష్టించిన కొత్త ట్రెండ్. జాతీయ పార్టీల నాయకులు సైతం ఈ విషయంలో జగన్ పైన చాలా ప్రత్యేక దృష్టి సారించారు. జగన్ చరిష్మానే ఏపీ ఎన్నికల్లో వర్కవుట్ అవుతుందని భావిస్తున్నారు. జగన్ సృష్టించిన ఈ కొత్త ట్రెండ్ వైసీపీకి లాభం చేస్తుందా? లేదా ? అంటే కొన్నిరోజులు వేచిచూడక తప్పదు.

## ఏపీ డీజీపీ, సీఎస్‌ను వెంటనే బదిలీ చేయాలి



దిల్లీ: ఏపీ సీఎస్ జవహర్‌రెడ్డి, డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డిలను వెంటనే బదిలీ చేయాలని సీఈసీకి విజ్ఞప్తి చేస్తున్నట్లు తెదేపా సీనియర్ నేత, మాజీ ఎంపీ కనకమేడల రవీంద్రకుమార్ తెలిపారు.దిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎస్, డీజీపీని బదిలీ చేసి రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడాలని కోరారు. అబ్జర్వర్ల పర్యవేక్షణలో ఎన్నికలు జరపాలని సీఈసీని కోరుతున్నామన్నారు.“ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన అబ్జర్వర్లతో ప్రత్యక్ష పర్యవేక్షణ ఉండాలి. సమస్యాత్మక ప్రాంతాలు, నియోజకవర్గాలను గుర్తించి స్పెషల్ ఫోర్స్ ఇవ్వాలి. 14 నియోజ కవర్గాలనే ఈసీ సమస్యాత్మక ప్రాంతాలుగా గుర్తించింది. దురదృష్ట మేంటంటే ఇందులో పులివెందుల లేదు. కుప్పంలో హింసాత్మక ఘటనలు చోటు చేసుకుంటున్న తీరు చూస్తున్నాం. హింసాత్మక ఘటనల ప్రాంతాలనూ సమస్యాత్మక ప్రాంతాలుగా గుర్తించాలి. అక్కడికి కేంద్ర బలగాలను తరలించి ఎన్నికలను నిర్వహించాలి. సమస్యాత్మక ప్రాంతాల్లో ఎన్నికల నిర్వహణంతా వెబ్‌కాస్టింగ్ చేయాలి. స్వేచ్ఛగా ఓట్లు వేసుకోవచ్చని ప్రజలకు ఈసీ భరోసా కల్పించాలి. ఇప్పటివరకు జరిగిన నేరాలపై వెంటనే చర్యలు తీసుకోవాలి.

## ప్రజల భూములు.. ఇప్పుడు సైకో జగన్ గుప్పిట్లో..: చంద్రబాబు



దర్శి: ప్రజల భూములపై జగన్ పెత్తనమేంటని తెదేపా అధినేత చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టాదారు పాసు పుస్తకాలపై ఆయన ఫొటో ఎందుకని ప్రశ్నించారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రకాశం జిల్లా దర్శిలో నిర్వహించిన రోడ్‌షోలో ఆయన మాట్లాడారు. ప్రతిపక్ష నేతగా ముద్దులు పెట్టిన జగన్.. అధికారంలోకి వచ్చాక ప్రజలపై పిడిగుద్దుల వర్షం కురిపించారని ఎద్దేవా చేశారు. పింఛను రూ.2వేలకు పెంచింది తెదేపా ప్రభుత్వ హయాంలోనేనని చెప్పారు. “మన మ్యానిఫెస్టో కళకళ.. జగన్‌ది విలవిల” అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.“నేను సంక్షేమ పథకాలు ఇవ్వలేదని జగన్ అంటున్నారు. బడ్జెట్‌లో 19 శాతం సంక్షేమానికి ఖర్చు చేశా. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 10 శాతం మాత్రమే ఇచ్చారు. అధికారంలోకి రాగానే జే బ్రాండ్ మద్యం నిషేధిస్తాం. నాణ్యమైన లిక్కర్‌ను తక్కువ ధరకు ఇస్తాం. రైతుల పట్టాదారు పాసు పుస్తకాలపై జగన్ ఫొటో ఎందుకు?ఆయన ఫొటో ఉన్న పాసు పుస్తకాలను చించిపారేయాలి. ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ తీసుకొచ్చారు. ప్రజల భూములను జగన్ తన దగ్గర పెట్టుకుంటారంట. భూమి రికార్డులను ప్రైవేట్ సంస్థకు ఇచ్చారు. మీ భూమి ఇప్పుడు సైకో జగన్ గుప్పిట్లో ఉంది. భూమి మీది.. పెత్తనం జలగది. సైకో అందరి మెడలకు ఉరితాడు వేశారు. జగన్ ఎప్పుడు లాగితే అప్పుడు మీ ప్రాణం పోతుంది. మీ భూమిని మీకు ఇప్పించే బాధ్యత నాది” అని అన్నారు. వివేకా హత్య కేసులో నిందితుడిగా ఉన్న వైఎస్ అవినాష్‌రెడ్డి చిన్నపిల్లాడని జగన్ చెబుతున్నారని.. అలా అయినప్పుడు పలకా బలపం ఇచ్చి స్కూలుకు పంపించాలని చంద్రబాబు ఎద్దేవా చేశారు.

**చంద్రబాబు చెప్పిన జగన్ నవరత్నాలివీ..**

1. ఇసుక మాఫియా
2. జే బ్రాండ్ మద్యం
3. భూ మాఫియా
4. మైనింగ్ మాఫియా
5. హత్యా రాజకీయాలు
6. ప్రజల ఆస్తుల కబ్జా
7. ఎర్ర చందనం, గంజాయి
8. దాడులు, అక్రమ కేసులు
9. శవ రాజకీయాలు

## న్యాయం కోసం వివేకా ఆత్మ ఘోషిస్తోంది: వైఎస్ షర్మిల



కడప: జగన్ హామీలన్నీ ఫ్యాన్ గాలికి కొట్టుకుపోయాయని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఎద్దేవా చేశారు. ఐదేళ్లుగా వైకాపా ముఖ్యులంతా ఓ ముఠాగా ఏర్పడి అధికారాన్ని అక్రమాల కోసం వినియోగించారని విమర్శించారు.కడప అభివృద్ధిని విస్మరించి, కనీసం తాగునీటిని కూడా ఇవ్వని వైకాపా నాయకులకు ఓటెందుకు వేయాలో ప్రజలు ఆలోచించాలని కోరారు.“అంజాద్ బాషా, మల్లికార్జున్‌రెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డి అందరూ దోపిడీదారులే. కడపలో వైకాపా చేసిన అభివృద్ధి శూన్యం. రాష్ట్రానికి ప్రత్యేక హోదా లేదు. రాజధాని లేదు.

## హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తీసేయాల్సిన అవసరమేంటి?



గుడివాడ: జగన్‌ది డబుల్ డి (దాడులు, దోపిడీలు) ప్రభుత్వమని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ విమర్శించారు. దాడులు, దోపిడీలు, బూతులు తప్ప ఈ ప్రభుత్వం చేసిందేమీ లేదన్నారు.కృష్ణా జిల్లా గుడివాడలో నిర్వహించిన వారాహి విజయభేరి సభలో ఆయన మాట్లాడారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో ప్రజల ఆస్తులు కాజేయాలని వైకాపా నేతలు చూస్తున్నారని ఆరోపించారు. ప్రజలు తమ ఆస్తులు కాపాడుకోవాలంటే కూటమి ప్రభుత్వం అధికారంలోకి తీసుకురావాలన్నారు. “ఎన్టీఆర్‌పై ప్రేమ ఉన్నట్లు జిల్లాకు పేరు పెట్టి హెల్త్ యూనివర్సిటీకి ఆయన పేరు తీసేశారు. అప్పటికే యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు ఉన్నప్పుడు దాన్ని తీసేయాల్సిన అవసరమేంటి? అదేనా ఆయనకు మీరిచ్చే గౌరవం?తెలుగు ప్రజలకు ఉనికిని తెచ్చిన గొప్ప వ్యక్తి. వైఎస్ రాజశేఖర్‌రెడ్డిని తగ్గించడం లేదు. కానీ.. ఆయన కంటే ముందు చాలా మంది మహానుభావులు వచ్చారు. ఇంట్లో ఉన్నవాళ్లను కూడా వైకాపా నేతలు వ్యక్తిగతంగా దూషిస్తున్నారు.

# ఎడిటోరియల్

## ఈవీఎం వివాదం చల్లారేనా!

సార్వత్రిక ఎన్నికల రెండో దశ కూడా పూర్తికావస్తుండగా శుక్రవారం సర్వోన్నత న్యాయస్థానం ఈవీఎంల వినియోగంపై వచ్చిన వ్యాజ్యాలను తోసిపుచ్చింది. విపక్షాలను విమర్శించటానికీ, ఆరోపణలు సంధించటానికీ వచ్చే ఏ అవకాశాన్నీ వదులుకోని ప్రధాని నరేంద్ర మోదీ.ఇంకా అయిదు దశల పోలింగ్ జరగాల్సిన తరుణంలో మౌనంగా ఎందుకుంటారు? అందుకే కాంగ్రెస్ నాయకత్వంలోని విపక్షాలకు ఈ తీర్పు చెంపపెట్టన్నారు. ఈవీఎంలపై సందేహాలు రేకెత్తించిన పాపానికి క్షమాపణలు చెప్పాలని కూడా మోదీ డిమాండ్ చేశారు. దేన్నయినా సందేహించటం దానికదే పాపం కాదు. పాపమే అనుకుంటే బీజేపీ, కాంగ్రెస్ సహా దాదాపు అందరికందరూ ఆ పాపం చేసినవారే.ఒకటి రెండు పార్టీలు మినహాయిస్తే పరాజితుల ప్రథమ కోపం ఎప్పుడూ ఈవీఎంలపైనే. వరసగా 2004, 2009 ఎన్నికల్లో ఓటమి ఎదురైనప్పుడు బీజేపీ ఈవీఎంలనే తప్పుబట్టింది. 2012 పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడినప్పుడు కాంగ్రెస్ కూడా ఆ పనే చేసింది. హ్యాకర్ల ద్వారా ఈవీఎంల సోర్స్ కోడ్ మార్చి అకాలీదళ్ తమ విజయాన్ని దొంగిలించిందని ఆరోపించింది. ఇక యూటర్న్‌ల సిద్ధ హస్తుడైన తెలుగుదేశం అధినేత చంద్రబాబుకైతే ఇలాంటి ఆరోపణలు మంచినీళ్లప్రాయం.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2004, 2009 అసెంబ్లీ ఎన్నికల్లో ఓడినప్పుడు ఈవీఎంలపైనే ఆయన ఆగ్రహం. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో నెగ్గినప్పుడు మాత్రం చప్పుడు చేయలేదు. మళ్లీ 2019 అసెంబ్లీ ఎన్నికల ఫలితాలొచ్చాక ఈవీఎంలపై వీరంగం వేశారు. మధ్యలో ఈవీఎంలు దొంగిలించిన నేరారోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తితో మీడియా సమావేశం ఏర్పాటు చేయించి వాటిని తారుమారు చేయొచ్చని చూపించే ప్రయత్నం చేసింది కూడా చంద్రబాబే. మళ్లీ ఎన్‌డీఏ పంచన చేరినందువల్ల ఈవీఎంల వివాదంపై ఇప్పుడాయన కిక్కురుమనటం లేదు.ఇతరుల మాటెలావున్నా ప్రస్తుతం ఈవీఎంల వినియోగాన్ని సవాలు చేసిన సంస్థల్లో విశ్వసనీయతగల అసోసియేషన్ ఫర్ డెమాక్రటిక్ రిఫార్మ్స్(ఏడీఆర్) సంస్థ కూడా వుంది. కనుక ఈవీఎంలను సందేహించటం స్వప్రయోజనాల కోసమేనని భావించలేం. అదో పెద్ద నేరంగా పరిగ ణించలేం. అలాగని పేపర్ బ్యాలెట్ విధానం సవ్యంగా సాగిందా? పోలింగ్ బూత్‌లు చేజిక్కించు కుని, బ్యాలెట్ పేపర్లు గుంజుకుని తమ గుర్తుపై ముద్రలు వేసుకుని పెత్తందారులు చెలరేగిపోలేదా? రిగ్గింగ్ ఆరోపణలు వచ్చినప్పుడల్లా ఎన్నిసార్లు రీపోలింగ్ జరపక తప్పలేదు! ఈవీఎంల వల్ల ఈ జాడ్యం ఎంతో కొంత కట్టడి అయింది. నిమిషానికి కేవలం అయిదు ఓట్లు మాత్రమే వాటిల్లో నమో దయ్యే అవకాశం వుండటం వల్ల పోలింగ్ కేంద్రాలు ఆక్రమించిన దుండగులకు గతంలోని వెసులు బాటు పోయింది.వెనువెంటనే బలగాలు ఆ పోలింగ్ కేంద్రాన్ని చేరుకుని పరిస్థితిని చక్కదిద్దే అవ కాశం వుండటం వల్ల వారి ఆటలు సాగటం లేదు. 1982లో తొలిసారి ఈవీఎంలతో కేరళలో ఒక ఉప ఎన్నిక నిర్వహించారు. అయితే తగిన చట్టం లేకుండా ఈవీఎంల వినియోగం చెల్లదంటూ సుప్రీంకోర్టు ఆ ఎన్నికను రద్దు చేసింది. 1998లో ఢిల్లీ, రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లలో కేవలం కొన్ని నియోజక వర్గాల్లో 45 ఈవీఎంలను ప్రయోగాత్మకంగా వినియోగించారు. ఈవీఎంలపై తరచు ఫిర్యాదులు వస్తున్నందువల్ల వాటికి ప్రింటర్లను అనుసంధానించాలని 2013లో సుప్రీంకోర్టు ఆదేశించింది. 2014 సార్వత్రిక ఎన్నికల్లో పరిమితంగా దాన్ని అమలు చేసినా... ఆ తర్వాత కాలంలో వీవీ ప్యాట్‌ల పూర్తిస్థాయి వినియోగం మొదలైంది.ఓటరు తనకు నచ్చిన గుర్తుకు ఓటేసిన వెంటనే ప్రింటర్‌పై ఆ పార్టీ పేరు, గుర్తు ఏడు సెకన్లపాటు కనబడే ఏర్పాటుచేశారు. ఆ వెంటనే ఒక స్లిప్‌పై అది ప్రింటయి దానికి అనుసంధానించిన బాక్స్‌లో పడుతుంది. పోలింగ్ సమయంలోనైనా, కౌంటింగ్ సమయంలోనైనా ఈవీఎంలను దేనితోనూ అనుసంధానించటం సాధ్యంకాదని... రిమోట్ కంట్రోల్, బ్లూటూత్, వైఫైలతో నియంత్రించటం కూడా అసాధ్యమని ఎన్నికల సంఘం పదే పదే చెబుతోంది. ప్రభుత్వ రంగ సంస్థలైన బెంగళూరు బెల్, హైదరాబాద్ ఈసీఐఎల్ వీటిని ఉత్పత్తి చేస్తున్నాయి. పోలింగ్‌కు ముందు ఈవీఎంల తనిఖీకి అభ్యర్థులకు అవకాశం ఇస్తున్నారు. చిత్రమేమంటే ఈ ప్రక్రియపై ఓటర్లనుంచి ఎప్పుడూ ఫిర్యాదులు లేవు.ఇప్పుడు మళ్లీ బ్యాలెట్ పేపర్‌కు మళ్లాలన్న వినతిని తోసిపుచ్చటంతోపాటు వీవీ ప్యాట్ స్లిప్ లను ఓటర్లే తీసుకునేలా, పరిశీలించుకున్నాక వారే బ్యాలెట్ బాక్స్‌లో వేసేలా చూడాలన్న కోరికను సుప్రీంకోర్టు ధర్మాసనం అంగీకరించలేదు. ఈవీఎంల ద్వారా వెల్లడయ్యే ఓట్ల సంఖ్యనూ, వీవీప్యాట్ స్లిప్‌లనూ లెక్కించి రెండూ సరిపోలినప్పుడే ఫలితం ప్రకటించాలన్న పిటిషనర్ల వినతిని కూడా తిరస్కరించింది. అయితే పార్టీల గుర్తులను కంప్యూటర్ ద్వారా ఈవీఎంలలో లోడ్ చేయటానికి ఉప యోగించే సింబల్ లోడింగ్ యూనిట్ (ఎస్ఎల్‌యూ)లను ఎన్నికల పిటిషన్లు పడిన సందర్భాల్లో పరిశీలించేందుకు అనువుగా 45 రోజులు భద్రపరచాలని ఆదేశించింది.అంటే ఇకపై ఈవీఎంలతో పాటు ఎస్ఎల్‌యూలు కూడా సీల్ చేసివుంచటం తప్పనిసరి. అలాగే రెండు, మూడు స్థానాల్లో నిలిచిన అభ్యర్థులు ఫిర్యాదుచేస్తే ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలోనూ 5 శాతం ఈవీఎంలనూ, ఎస్ఎల్‌యూలనూ ఇంజనీర్ల, ఉత్పత్తిదారుల సమక్షంలో తనిఖీకి అనుమతించవచ్చు. అయితే ఫలితాలొచ్చిన ఏడు రోజుల్లో ఫిర్యాదులు చేయాలి. అలాగే వీవీ ప్యాట్ స్లిప్‌లు లెక్కించే యంత్రాలు సమకూర్చుకునే ఆలోచన చేయాలని ఈసీని కోరింది. ఏదేమైనా బాహాటంగా బయట పడిన సంద ర్భాలుంటే తప్ప ఈవీఎంలపై అనవసర రాద్ధాంతానికి ముగింపు పలకటం అవసరం. ఇందుకు బదులు ప్రజల్లో విశ్వసనీయత పెంచుకోవటం ఎలా అన్న అంశంపై పార్టీలు దృష్టి సారించాలి.

# ప్రజల ఆస్తులు స్వాహా చేయడానికే భూ హక్కుల చట్టం!!

- టైటిలింగు ఆక్ట్ రద్దు చేయకుంటే మరో ఉద్యమం
- ప్రభుత్వానికి న్యాయవాదులు హెచ్చరిక
- ఓటు హక్కుతోనే ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలి
- టైటిలింగ్ యాక్ట్ ప్రమాదంపై ప్రజలకు వివరిస్తాం



రాయల్ జర్నలిజం( రాయచోటి ) మే 04 : దేశంలో 29 రాష్ట్రాలలో లేని భూహక్కుల చట్టాన్ని (టైటిలింగ్ యాక్ట్) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకొచ్చి ప్రజల ఆస్తులకు భద్రత లేకుండ చేసిందని, ప్రభుత్వం దీనిని రద్దు చేయకుంటే మరో బలమైన ఉద్యమాన్ని చేయవలసి వస్తుందని రాయచోటి బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్. ప్రభాకర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి పి .రెడ్డయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వం ఏదైనా కొత్త చట్టం తేవాలనుకుంటే ఉన్న చట్టాల కంటే మెరుగైనదిగా ఉండాలి కానీ వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన భూ యాజమాన్య హక్కుల చట్టం -22 ప్రజల ఆస్తులకు ఏమాత్రం భద్రత ఇవ్వదని వారన్నారు. ప్రజల ఆస్తులకు టైటిలింగ్ చట్టంతో శాశ్వత హక్కును కలిగిస్తామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ వారికి శాశ్వతంగా ఆస్తులు దూరమయ్యే పరిస్థితులు ఈ చట్టంతో వస్తాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. లెజిస్లేటివ్, ఎగ్జిక్యూటివ్ న్యాయవ్యవస్థ అనేవి దేనంతటికీ అవి స్వతంత్ర వ్యవస్థలని ఇవి స్వతంత్రంగా ఉన్నప్పుడే ప్రజాస్వామ్యం మనుగడ ఉంటుందని వారు అన్నారు. ప్రజల ఆస్తులకు హక్కులను నిర్ణయించే అధికారం న్యాయవ్యవస్థకు రాజ్యాంగం కల్పించిందని కానీ భూ హక్కుల చట్టం రెవెన్యూ అధికారులను న్యాయమూర్తులను చేస్తూ ప్రజల ఆస్తులకు హక్కులను వారు నిర్ణయించేటట్లుగా ఈ చట్టం ఉందని దీనివలన న్యాయవ్యవస్థకు రాజ్యాంగం కల్పించిన స్వతంత్రతను కోల్పోయే పరిస్థితి వస్తుందని దీనితో ప్రభుత్వంలో ఉండే రాజకీయ నాయకులు చెప్పినట్లు భూములు హక్కులు నిర్ణయించబడతాయని ఈ పరిస్థితి సమాజానికి పెద్ద ప్రమాదం అని వారన్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 553 సివిల్ కోర్టులు 12 వేల మంది సిబ్బంది నిర్విరామంగా పనిచేస్తున్నప్పటికీ కేసులు ఆలస్యం అవుతున్నాయని అయితే టైటలింగ్ యాక్టర్ ప్రకారం 26 ట్రిబ్యునల్స్ రాష్ట్రంలో పనిచేసి త్వరితగతిన కేసులు పరిష్కరిస్తామని చెప్పడం అందరి చెవుల్లో పువ్వులు పెట్టడమే నని వారన్నారు. ఈ చట్టం అమల్లోకి వస్తే రాష్ట్రంలో ఉన్న 553 సివిల్ కోర్టులలో వివాదాల పరిష్కారానికి కేసులు వేయడం కుదరదని ట్రిబ్యునల్ ఇచ్చే తీర్పులను హైకోర్టులో రివిజన్ మాత్రమే చేయవచ్చునని దీనివలన ప్రజలకు ఎలాంటి ఉపయోగ ఉండదని వారన్నారు. ట్రిబ్యునల్స్ లో భూమి హక్కు పత్రాలన్నిటిని పైన సమగ్ర విచారణ ఉండదని రాజకీయ నాయకులు చెప్పిన విధంగా రెవెన్యూ అధికారులు విచారణలు జరుగుతాయని వారన్నారు. వివాదాలను త్వరగా పరిష్కరించాలని ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ప్రతి మండలానికి ఒక కోర్టును ఏర్పాటు చేసినట్లయితే ప్రజలకు న్యాయం జరుగుతుందని అలా కాకుండా న్యాయ వ్యవస్థను తన చేతుల్లోకి తీసుకోవాలని ప్రభుత్వం ఈ చట్టం ద్వారా ప్రయత్నించడం సరైంది కాదని వారన్నారు. ఈ చట్టం వలన ప్రజల ఆస్తులుకు భద్రత దీనిని వెంటనే రద్దు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులు, ప్రజా సంఘాలు రెండు నెలల పాటు వివిధ రూపాలలో ఉద్యమించినప్పటికీ ప్రభుత్వం చాప కింద నీరు లాగా ఈ చట్టాన్ని అమలు చేయాలని చూస్తోందని అదే జరిగితే రాష్ట్రవ్యాప్తంగా మరో బలమైన ఉద్యమాన్ని ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేయవలసి వస్తుందని వారు హెచ్చరించారు. ఇలాంటి రాజ్యాంగ విరుద్ధమైన చట్టాలు చేస్తున్న ప్రభుత్వాలకు ఓటుతోనే బుద్ధి చెప్పాలని ప్రజలకు వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బారాసోసియేషన్ సహాయ కార్యదర్శి డి. నాగ ముని,న్యాయవాదులు రాజ్ కుమార్ రాజు ఆనందకుమార్ చిన్నయ్య, నరసింహారెడ్డి, హుమ యున్ భాష, రెడ్డి భాష ఖాదర్బాషా, రవిశంకర్, ఇలియాస్ భాష ,వరలక్ష్మి, ఖుష్నుమ, ఉత్తేజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పనులను తనిఖీ చేసిన ఏపీవో పి నాగరాజు



రాయల్ జర్నలిజం ( వీరబల్లి ) మే 04 : మండలంలోని మట్లి వడ్డేపల్లి మట్లి పంచాయతీలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను శనివారం ఏపీవో ఆంజనేయులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్లిగ్రామం మినహా మిగిలిన 12 గ్రామాల్లో ఉపాధి పనులు జరుగుతున్నాయనిఆయన అన్నారు. ఉపాధి పనులు ఫిష్ పాండ్స్ పనులు చేస్తున్నారని కూలీలు కు రోజువారి దినకూలీ కనీసం రూ 300 వచ్చేటట్లు పనులు చేయాలన్నారు. కూలీలు ఉదయం 5:30 నుంచి 10:00వరకు పనులు చేయాలన్నారు. పనుల్లో కూడా నాణ్యత వచ్చే విధంగా ఫీల్డ్ అసిస్టెంట్ కు ఆయన సూచించారు. కూలీలు ప్రస్తుతం4000 జాబ్ కార్డులు 3500 మంది మండలవ్యాప్తంగా ఉపాధి కూలీ పనులు చేస్తున్నారని ఆయన అన్నారు. ఉపాధి పనులు కావాల్సిన లబ్బిదారులు దరఖాస్తు చేసుకుంటే వెంటనే పనులు ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. మట్లి గ్రామ పంచాయతీ నందు మస్టర్లు తనిఖీ చేయడం జరిగింది. పని ప్రదేశాలు ఎక్కడ కూడా ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తగా పాటించమని సూచించడమైనది. ఎండ తీవ్రత దృష్టిలో పెట్టుకొని వీలైనంత త్వరగా పని ప్రారంభించి ,ఇచ్చిన కొలతల ప్రకారం9-30 నుండి 10 లోపు పని పూర్తి చేసి వెళ్ళే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు.

# స్వర్గలోకపు బాటసారి .. తెలుగు సినీ దిగ్గజం దాసరి



భీమవరం,మే 4 (రాయల్ జర్నలిజం): తెలుగు సినిమాను కొత్త పుంతలు తొక్కిస్తూ .. అత్యధిక చిత్రాల్ని తెరకెక్కించి గిన్నిస్ బుక్ లో స్థానం సంపాదించిన సినీ దిగ్గజం, ప్రముఖ దర్శకుడు, నిర్మాత, కేంద్ర మాజీ మంత్రి దాసరి నారాయణరావు అని అఖిల భారత శోభన్ బాబు సేవాసమితి సభ్యులు భట్టిప్రోలు శ్రీనివాసరావు (బిఎస్ఆర్) అన్నారు. స్వర్గలోకపు బాటసారి .. తెలుగు సినీ దిగ్గజం దాసరి జయంతి సందర్భంగా ఆయనతో కలిసిన మధుర జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. ఆయన సినిమాల్లో సామాన్యుడే కథానాయకుడని, వారి సమస్యలే ఆయన సినిమాలకు కథా వస్తువులని, మధ్య తరగతి జీవితాల గొంతుకలే ఆయన పాత్రలకు ప్రతిబింబాలని, వాణిజ్య చిత్రానికి కొత్త అర్థాన్ని చెప్పిన సినీ దిగ్గజం దాసరి నారాయణరావు అని అన్నారు. నటుడిగా, రచయితగా, నిర్మాతగా, రాజకీయ నేతగా విశేష పేరు ప్రఖ్యాతులు సంపాదించిన ఆయన తెలుగు చిత్ర పరిశ్రమ వర్గానికి అత్యంత ప్రీతిపాత్రులని, సినిమా నిర్మాణంతో పాటు, టెలివిజన్ రంగంలోనూ నిర్మాతగా, రచయితగా రాణించారని, 44 ఏళ్లపాటు చిత్ర పరిశ్రమలో కొనసాగి ఎంతో మందికి సినీ జీవితాన్ని ప్రసాదించడంతోపాటు పరిశ్రమకు పెద్దదిక్కుగా కొనసాగిన 'గురువు' దూరం కావడం పరిశ్రమని శోకసంద్రంలో ముంచిందన్నారు. సినీ రంగంలో ఎంతో మందిని ప్రోత్సహించి, వారి ఎదుగుదలకు కారణమైన ఆదర్శప్రాయుడని, తెలుగు చలనచిత్ర రంగం మూలస్తంభాన్ని కోల్పోయిందని, తెలుగు సినిమా ఖ్యాతిని జాతీయ స్థాయికి తీసుకెళ్లిన దాసరి పరిశ్రమకు పెద్దదిక్కుగా నిలిచారని అన్నారు. తెలుగు ప్రజల గుండెల్లో దాసరి చిరస్మరణీయుడని, తెలుగు సినీ పరిశ్రమ ఒక మహానుభావుడిని కోల్పోయిందన్నారు. ఎవరికి ఎలాంటి కష్టమొచ్చినా ఆదుకునేవారు దాసరి అని, అప్యాయంగా పలకరించి అండగా నిలబడేవారని, ఆయన లేని లోటు సినీ పరిశ్రమకు తీరనిదని నివాళిలర్పించారు. అఖిల భారత శోభన్ బాబు సేవాసమితి సభ్యులు %జుఇ. మీజ%. ఎమ్. సుధాకర్ బాబు,పూడి శ్రీనివాస్, బి బాల సుబ్రహ్మణ్యం, జి సాయి కామరాజు, టి వీరప్రసాద్,జి. జవహర్ బాబు, యు. విజయ్, కుర్రా రాంబాబు,ఎస్ఎన్ రావు, కె. శ్రీనివాస కుమార్ లు దాసరి సేవలను కొనియాడి నివాళిలర్పించారు.

# బాపట్ల తెదేపాలో మహిళలకు తీవ్ర అవమానం జరుగుతుంది



రాయల్ జర్నలిజం( బాపట్ల ) మే 04 : తెలుగుదేశం పార్టీ లో తమకు వేగేశన నరేంద్రవర్మ తీరని అవమానాలకు గురి చేశారని మాజీ కౌన్సిలర్ రామస్వామి రెడ్డి కుమార్తె మహాలక్ష్మి తెలిపారు. పట్టణంలోని 1వ వార్డు బేతనికాలని కి చెందిన మాజీ కౌన్సిలర్ రామస్వామి రెడ్డి కుమార్తె మహాలక్ష్మి శనివారం తెలుగుదేశం పార్టీ ని వీడి వైసిపి లో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన మహిళలకు సముచితమైనటువంటి గౌరవం దక్కడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల అని కుడా చూడకుండా తనను చిన్నచూపు చూస్తున్నారని, వారి చేష్టలు తనకు ఎంతో బాధ కలిగించాయని, అందుచేతనే తెలుగుదేశం పార్టీని వీడి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నానని తెలిపారు. పార్టీకి విధేయులుగా ఉంటూ బాపట్ల వైయస్సార్సీపి ఎమ్మెల్యే అభ్యర్థి అయినటువంటి కోన రఘుపతి గెలుపుకు పట్టుదలతో కృషి చేస్తానని ఆమె తెలియజేశారు. కార్యక్రమంలో అశోది రామిరెడ్డి, అశోది శ్రీనివాస్ రెడ్డి, పులుగు బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు.

# టైగర్ ఆఫ్ మైసూర్" ఆంగ్ల పుస్తక ఆవిష్కరణ

భీమవరం,మే 4 (రాయల్ జర్నలిజం): మైసూర్ పులి, మైసూర్ పాలకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు టిప్పు సుల్తాన్ గారి 225 వర్ధంతి పురస్కరించుకొని ప్రముఖ చరిత్రకారుడు సయ్యద్ నసీర్ అహ్మద్ రచించినటువంటి "టైగర్ ఆఫ్ మైసూర్ - టిప్పు సుల్తాన్" ఆంగ్ల పుస్తకాన్ని ముస్లిమ్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో పుస్తక ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముస్లిం జెఏసి కన్వీనర్ ముహమ్మద్ సిద్దీఖ్ మాట్లాడుతూ టిప్పు సుల్తాన్ గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడని, దేశాన్ని బ్రిటిష్ వారి ఆక్రమణను ఆయన ఎన్నడూ సహించేవారు కారని, ఆయన 15వ ఏటలోనే బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా జరిగిన యుద్ధంలో పాల్గొనడం జరిగిందని, 17వ ఏట నుండే సైనిక బాధ్యతలను చేపట్టడం జరిగిందని, బ్రిటిష్ వారితో అనేక యుద్ధాలు చేయడం జరిగిందని, చివరకు బ్రిటిష్ వారితో పోరాడుతూనే మే 4 వ తేదీన ఆయన అమరుడయ్యారని, దేశం కోసం ప్రాణాలు సయితం త్యాగం చేశారని అన్నారు. భారతదేశ చరిత్రలో రాకెట్ ను ఆవిష్కరించి, బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఉపయోగించిన ఘనత టిప్పు సుల్తాన్ కే దక్కుతుందని, ఆయన వద్ద మైసోరియన్ క్షిపణి సైనిక దళం కూడా ప్రత్యేకంగా ఉండేదని, ఇది దేశానికే గర్వకారణమని అన్నారు. ఆయన పాలన కూడా చాలా న్యాయవంతంగా, పారదర్శకంగా ఉండేదని, ప్రజలందరూ సంక్షేమముగా ఉండేవారని అన్నారు. ఆయన జీవితం, పోరాటం, దేశం కోసం ప్రాణ త్యాగం అనేవి నేటి యువతకు, భారతీయుల ందరికి ఆదర్శం అని అన్నారు. అయితే చాలా మందికి ఆయన యొక్క నిజమైన చరిత్ర తెలియదని, ఈ అవకాశాన్నే కొన్ని అసాంఘిక మరియు మతోన్మాద శక్తులు వాడుకొని, ఆయన చరిత్రను వక్రీకరించి ఆయన గురించి తప్పుడు ప్రచారం చేస్తున్న తరుణంలో ..

# మాన్యం శివలక్ష్మికు ఆర్థిక సహాయం

ఉండి ,మే 4 (రాయల్ జర్నలిజం): మండలం , చెరుకువాడ గ్రామానికి చెందిన మాన్యం శివలక్ష్మి అనే మహిళ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుందని, నిరాదరణకు గురైన ఆమెకు వైద్య సహాయం నిమిత్తం 10 వేల రూపాయలు మానవత సాంఘిక సేవ సంస్థ భీమవరం మండల శాఖ సభ్యుల సహకారంతో సంస్థ కార్యాలయంలో శనివారం అందించడ మైనదని సంస్థ అధ్యక్షులు బుద్ధరాజు వెంకటపతిరాజు తెలిపారు. ఈ సందర్భం గా సంస్థ ఎగ్జిక్యూటివ్ మెంబర్ అల్లు శ్రీనివాస్ మాట్లాడుతూ పేషెంట్ మాన్యం శివలక్ష్మి భర్తను కోల్పోయి ,రోజువారి కూలీ కూలి పని చేసుకుంటూ జీవిస్తుం దని, ప్రభుత్వం ఉచితంగా క్యాన్సర్ ఆపరేషన్ చేసినప్పటికీ, ఖరీదైన మందులు కొనుగోలు చేయలేకపోతుందని, స్థానికుల సూచన మేరకు ఆమెకు మా మానవతా సంస్థ సభ్యుల సహకారంతో ఈ సహకారం అందించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మానవతా సంస్థ కార్యదర్శి కారుమూరి నరసింహమూర్తి (బాబు) తో పాటు సభ్యులు పాల్గొన్నారు.

# ముస్లిం మైనారిటీ వర్గాల అభ్యున్నతే కూటమి లక్ష్యం



-ముస్లిం మైనారిటీ వర్గాలలో కంటికి రెప్పలా కాపాడే బాధ్యత మాది

-వైసీపీ దుష్ప్రచారం నమ్మొద్దు

-ముస్లిం మైనారిటీలకు సంక్షేమ అభివృద్ధిని పున ప్రారంభిస్తాం

-ముస్లిం యువతతో మీట్ విత్ ఎమ్మెల్యే ఏలూరి

రాయల్ జర్నలిజం( పర్చూరు) మే 4 : ముస్లిం మైనారిటీ వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ప్రజా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని మైనారిటీ వర్గాలను కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత తనదేనని తెలుగుదేశం జనసేన బిజెపి ప్రజా కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. శనివారం ఏలూరి క్యాంప్ కార్యాలయంలో మీట్ విత్ ఏలూరి కార్యక్రమానికి ఇంకొల్లు గ్రామానికి చెందిన ముస్లిం యువత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏలూరి మాట్లాడుతూ... బిజెపి జనసేన తెదేపా కూటమి అధికారంలోకి వస్తే ముస్లిం మైనారిటీ వర్గాలపై దాడులు జరుగుతాయని ముస్లిం మైనారిటీలకు ఉన్న 4% రిజర్వేషన్ ఎత్తివేస్తారని మసీదులు ఈద్గా లపై దాడులు చేస్తారని వైసీపీ దుష్ప్రచారం చేస్తుందని మండిపడ్డారు. వైసిపి తప్పుడు ప్రచారాలను ముస్లిం మైనార్టీ సోదరులు నమ్మొద్దన్నారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వంలో ముస్లిం మైనారిటీ వర్గాల4% రిజర్వేషన్ పై ఢిల్లీలో పోరాడి మరీ చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీది ముస్లిం మైనారిటీ సోదరులు హక్కులను సాధించారన్నారు. కంటికి రెప్పలా కాపాడే బాధ్యత ఓటమి ప్రభుత్వాన్నిదని ఆయన హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముస్లిం మైనారిటీలకు షాదీ ఖానాలు బరియల్ గ్రౌండ్స్ అభివృద్ధి చేస్తామని తెలిపారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు ముస్లిం మైనారిటీ లకు సంక్షేమ పథకాలు దులహన్ పథకం కింద 50,000 రూపాయలు ఇచ్చి ప్రోత్సహించామని గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల తాయలాల క్రింద నిబంధనలతో కొద్దిమందికే ఈ పథకాన్ని అందిస్తున్నారు. రాబోయే సంకీర్ణ ప్రభుత్వం బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలకు 50 సంవత్సరాలకే 4000 రూపాయలు పెన్షన్ వికలాంగులకు 6000 రూపాయలు పెన్షన్ అందిస్తామన్నారు.ప్రస్తుత ప్రభుత్వం గత ఐదు సంవత్సరాలలో ఇంకొల్లులో ఒక్క అభివృద్ధి పని చేసింది లేదన్నారు. 86 కోట్లతో పాత మద్రాసు రోడ్డుని ఐదు నెలల్లో అభివృద్ధి చేయాల్సింది ఐదు సంవత్సరాలైనా చేయలేకపోయారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే యుద్ధ ప్రాతిపదికన ఈ రోడ్డుని అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఇల్లు లేని ముస్లిం మైనారిటీలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇళ్ళు కట్టిస్తామన్నారు. ఇంకొల్లులో ఆటోనగర్ ని ఏర్పాటు చేయిస్తాం, గ్రామంలో రోడ్లు డ్రైనేజీ త్రాగునీటి సమస్యలు 100% పూర్తి చేస్తామని అన్నారు. ఆంధ్రప్రదేశ్లో మద్యాన్ని పూర్తిగా నిషేధిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి తన సొంత బ్రాండ్లతో మద్యాన్ని ఏరులై పారించి వేల కోట్లు సంపాదించారన్నారు. ఎక్కడపడితే అక్కడ గంజాయిని విపరీతంగా అమ్ముతున్నారని,యువత మత్తు పదార్థాలకు అలవాటు పడవద్దని తెలిపారు.ముస్లిం మైనారిటీ యువత బాధ్యతగా తీసుకొని బిజెపి జనసేన తెదేపా కూటమిని అధికారంలోకి తీసుకురావాలన్నారు. నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి అయిన తనను లోక్ సభ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్ ని తమ అమూల్యమైన ఓటుతో సైకిల్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముస్లిం మైనారిటీ నాయకులు ఎంపీటీసీ ఆయేషా బుడే, మస్తాన్, ఆరిఫ్, మాభాష ,బాబర్, జనసేన నాయకులు ఇంతియాజ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# రౌడి షీటర్లు, పాతనేరస్తుల పై నిఘా



రాయల్ జర్నలిజం( బాపట్ల ) మే 04 : మే13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలు జిల్లాలో ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు రౌడీ షీటర్లు, పాత నేరస్తుల పై నిరంతర నిఘా ఉంచామని, ఎన్నికల నియమావళిని అతిక్రమించినా, చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్న కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం జిల్లా పోలీస్ అధికారులు వారి వారి స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు, పాత నేరస్తుల గృహాలను సాయుధ బలగాలతో సందర్శించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. మే 13 సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో జిల్లాలో అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని రౌడీ షీటర్స్, పాత నేరస్తులు, చెడు నడత కలిగిన వ్యక్తుల కదిలికలపై నిరంతరంగా నిఘా ఉంచాలన్నారు. ఎన్నికల నియమావళిని అతిక్రమించిన, చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్న వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ గారు పోలీస్ అధికారులకు ఆదేశించారు. ఎస్పీ ఆదేశాలతో జిల్లా పోలీస్ అధికారులు వారి వారి పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసం వుంటున్న రౌడీ షీటర్లు, పాత నేరస్థులు, చెడు నడత కలిగిన వ్యక్తుల గృహాలను సాయుధ బలగాలతో సందర్శించి ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ఓటర్లను ప్రలోభాలకు గురిచేసిన, భయభ్రాంతులకు గురిచేసిన, ఎన్నికల నియమావళి అతిక్రమించిన, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇతరత్రా పరిస్థితుల కన్నా ఎన్నికల నియమావళి అమలులో ఉన్నప్పుడు తీసుకునే చర్యల పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. కనుక ఎన్నికల నియమావళికి అనుగుణంగా సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు.

# అభివృద్ధి సంక్షేమమే మా సంకీర్ణ ప్రభుత్వ ధ్యేయం

- ఏలూరి సమక్షంలో చేరికల పర్వం
- మా మద్దతు సాంబన్నకి అంటూ కారంచేడు మార్టూరు బడుగు బలహీన వర్గాలు
- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేస్తామని ఏలూరి ఉద్ఘాటన.

రాయల్ జర్నలిజం ( పర్చూరు ) మే 04 : నియోజకవర్గానికి గతంలో చెందిన ఎంతోమంది ఎమ్మెల్యేలు పనిచేశారు కానీ 2014లో మొట్టమొదటిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయి పర్చూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించి ఎంతోమందికి సంక్షేమ ఫలాలు అందించిన సాంబన్నకు మా మద్దతును ఇస్తామని మార్టూరు బలరాం కాలనీకి చెందిన ముదిరాజులు, యాదవులు, కాపులు,అంబేద్కర్ కాలనీకి చెందిన ఎస్సీ మాదిగలు, కారంచేడు గ్రామానికి చెందిన యానాదులు,రజకులు ఏలూరి సాంబశివరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే ఏలూరి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ సంక్షేమం అభివృద్ధి చేసి చూపించిన ప్రభుత్వం తెలుగుదేశం దేశం అన్నారు. ఒక్క అవకాశం ఇవ్వండి అని చెప్పి అధికారంలోకి వచ్చి ఆంధ్రప్రదేశ్ ని రాజధాని లేని రాష్ట్రంగా చేశారన్నారు. అభివృద్ధిలో ఏపీని 30 సంవత్సరాలు వెనక్కి తీసుకువెళ్లిన ఘనత జగన్మోహన్ రెడ్డిదేనన్నారు.ఒక్కొక్క కార్యకర్త ఒక సైన్యంలా పని చేసి మే 13వ తేదీ జరగబోవు ఎన్నికల్లో బ్యాలెట్ పై మొదటి బటన్ నొక్కి తెలుగుదేశం గుర్తు సైకిల్ పై ఓటు వెయ్యాలన్నారు. మీరు వేసే ప్రతి ఓటు తెలుగుదేశం బిజెపి జనసేన సంకీర్ణ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని వర్గాల సంక్షేమాన్ని కొనసాగించి అద్భుత పథకాలను రూపొందిస్తామన్నారు. రైతు సోదరులకు పెట్టుబడి నిధి కింద 20 వేల రూపాయలు మనభూమి మనకు కాకుండా చేసే ల్యాండ్ టైటిలింగ్ యాక్టును అధికారంలోకి రాగానే రద్దు చేస్తామన్నారు. మహిళా సాధికారత కోసం 19 - 59 మధ్య మహిళలకు నెలకు 1500 రూపాయలు, సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తామన్నారు. రాష్ట్రంలో ఎక్కడికైనా వెళ్లేందుకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని పేర్కొన్నారు.పర్చూరు నియోజకవర్గంలో గత ఐదు సంవత్సరాలలో వైసిపి ప్రభుత్వం ఏ ఒక్క అభివృద్ధిని కొనసాగించలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచి అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామన్నారు.







# మాకు ఒక్క అవకాశం ఇచ్చి చూడండి అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తాం... గంటా



ఉదయాక్షరం ప్రతినిది (బాపట్ల) మే 04 : ఒక్క అవకాశ0 ఇచ్చి చుడండి అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తా అన్న నినాదం తో బాపట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి ఘంటా అంజి బాబుఎన్నికల ప్రచారంలో దూసుకు పోతున్నారు. శనివారం స్థానిక 1,2,3,4,5 వ వార్డులలో ప్రచారం నిర్వహించారు, స్థానికులు ఆయన కు హారతులిచ్చి బ్రహ్మరథం పట్టారు. దేశాభి వృద్ది అభివృద్ధి కాంగ్రెస్ తో నే సాధ్యమని, రానున్న రోజుల్లో రాష్ట్రాన్ని స్వర్ణ ఆంద్ర ప్రదేశ్ గా మార్చేది కాంగ్రెస్స్ పార్టీ యే నన్నారు. కాంగ్రెస్స్ పార్టీ అధికారం లోకి వచ్చిన తరువాత మీకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసే బాధ్యత మాదేనంటు అక్కడి వారికి హామిలిచ్చారు.

# ప్రతి పేదవాడిని పలకరించే పాలన జగనన్న పాలన



రాయల్ జర్నలిజం ( కర్లపాలెం ) మే 04 : పెద, బడుగు బలహీన వర్గాలకు ఇంటి వద్దకే సంక్షేమ ఫలాలు అందాలంటే మరలా ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి రావాలని ప్రముఖ సినీ రచయిత కోన వెంకట్ తెలిపారు. కర్లపాలెం మండలం సమ్మేటవారిపాలెం పంచాయతీ శీలం వారిపాలెం లో శనివారం ఆయన ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచానికే ఆదర్శమైన వాలంటరీ వ్యవస్థను తీసుకొని వచ్చి పేదవారికి సంక్షేమ ఫలాలను గడప వద్దకే పంపించారని ఇది ఎంతో ఆదర్శవంతమైన పాలన అన్నారు. లంచాలకు తావు లేకుండా నేరుగా లబ్ధిదారుల అకౌంట్ కు నగదును జమచేసి ఎంతో పారదర్శకమైన పరిపాలనా అందించారన్నారు. ఇలా పేదవారికి సహాయం చేసిన ముఖ్యమంత్రిని ఇంతవరకు చూడ లేదన్నారు. ఇలాంటి పరిపాలన కొనసాగాలంటే ఖచ్చితంగా మరల ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి రావాలన్నారు. బాపట్ల నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తూ జిల్లా కేంద్రంగా రూపొందించి ఒక జిల్లా కేంద్రానికి కావలసిన అన్ని రంగులను ఏర్పాటు చేస్తున్న శాసనసభ్యులు కోన రఘుపతి ని మూడోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను వేడుకున్నారు. బాపట్ల వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా కోన రఘుపతి ఎంపీ అభ్యర్థిగా నందిగామ సురేష్ పోటీ చేస్తున్నారు కనుక మీ ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి ఇరువురిని గెలిపించాలని ఆయన వేడుకున్నారు ఆయన వెంట గ్రామ సర్పంచ్ నాగాంజనేయులు మండల సచివాలయాల కన్వీనర్ వెంకటేశ్వర రెడ్డి వీరారెడ్డి, మోహన్ రెడ్డి, బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.

# హెూం గార్డు సుమతికి ఘన సన్మానం



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) మే 04 : 2005వ సంవత్సరంలో హెూంగార్డు గా పోలీస్ శాఖలో కి ప్రవేశించి సుమారు 19 సంవత్సరాల పాటు పోలీస్ శాఖకు విశేష సేవలు అందించి పదవీ విరమణ పొందిన బాపట్ల యూనిట్ కు చెందిన మహిళ హెూంగార్డు 94, టి.సుమతి ని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ శనివారం జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయం నందు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో దుశ్శాలువతో ఘనంగా సన్మానించి, పదవి విరమణ ప్రశంసా పత్రం అందజేసినారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో 19 సంవత్సరాల పాటు నిబద్ధతతో విధులు నిర్వహించి విశేష సేవలు అందించి పదవీ విరమణ పొందిన మహిళ హెూంగార్డు టి.సుమతి కి పోలీస్ శాఖ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. ఎలాంటి సమస్య వచ్చిన తనను నేరుగా సంప్రదించి తెలపవచ్చునని ఎస్పీ సూచించారు. రిటైర్మెంట్ జీవితం కుటుంబంతో కలిసి సంతోషంగా గడపాలని, ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పదవీ విరమణ అనంతరం పొందవలసిన సేవింగ్స్ ఇతర బెనిఫిట్స్ ను త్వరగా అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఎస్పీ పోలీస్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఆర్.ఐ షేక్.మౌలుద్దీన్, పదవి విరమణ పొందిన హెూంగార్డు కుటుంబ సభ్యులు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వేగేశన నరెంద్రవర్మను గెలిపించుకోవాలి

రాయల్ జర్నలిజం ( కర్లపాలెం ) మే 04 : సౌమ్యుడు, మంచి వ్యక్తిత్వం కలిగిన వేగేశన నరెంద్రవర్మ ను రానున్న ఎన్నికల్లో తప్పనిసరిగా గెలిపించుకోవాలని మాజీ శాననసభ్యులు చీరాల గోవర్ధన రెడ్డి కోరారు. పాతనందయపాలెం లో టీడీపీ పార్టీ తరపున టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చీరాల గోవర్ధన రెడ్డి ఎన్నికల ప్రచారం చేశారు. గ్రామం లోని ప్రజలతో సమావేశం నిర్వహించి ఎన్డీయే కూటమి అభ్యర్థి వేగేశన నరెంద్రవర్మ ను గెలిపించుకోవాలన్నారు. ఇంటింటికి మంచి నీరు అందించడమే కాకుండా దేవాలయాలకు, చర్చిలకు ఎన్నో సహాయ సహకారాలు అందించిన గొప్ప వ్యక్తి నరెంద్రవర్మ అన్నారు. రాష్ట్రానికి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం ఎంతో అవసరమన్నారు. గత 5 సంవత్సరాల నుండి రాష్ట్రం లో జగన్ సైకో పాలనతో ప్రజలంతా విసిగిపోయారన్నారు. దొరికినంత దోచుకోవడమే జగన్ మోహన్ రెడ్డి పాలసి అన్నారు. అటువంటి పాలన రాష్ట్ర ప్రలకు తీరని అన్యాయం చేస్తుందన్నారు. ఈ



కార్యక్రమం లో ప్రముఖ న్యాయవాది కాళ్ళం హరినాథ్ రెడ్డి, బోగిరెడ్డి రమేష్ రెడ్డి, జెడ్.పి.టి.సి సభ్యులు వేణు గోపాల్ రెడ్డి మరియు టీడీపీ పార్టీ నందయపాలెం ఇంచార్జీ శివ నాగి రెడ్డి, మాజీ సర్పంచి సుదా కుమార్, మాజీ వైస్ ప్రసిడెంట్ రావి శ్రీనివాస రెడ్డి, గుణశేఖర్,రావి గోవిందా రెడ్డి, గోపి రెడ్డి, చీరాల శ్రీనివాస రెడ్డి, పులి చర్ల నరేంద్ర రెడ్డి, గ్రామ పెద్దలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసిపి అరాచక పాలనను తరిమేద్దాం



రాయల్ జర్నలిజం (కారంచేడు) మే 4 : వైసిపి ప్రభుత్వం మరల అధికారంలోకి వస్తే రాష్ట్రం అంధకారం అవుతుందని టిడిపి సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ యార్లగడ్డ అక్కయ్య చౌదరి అన్నారు. కారంచేడు గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి తిరుగుతూ టిడిపి అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కోసం యువతకు విద్య ఉపాధి అవకాశాల కోసం టిడిపిని గెలిపించుకోవాలని అన్నారు. పథకాల పేరుతో వైసిపి నాయకులు రాష్ట్ర ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. ఐదేళ్ల పరిపాలనలో రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ని అంధకారంలోకి తీసుకువెళ్లారని అన్నారు. ఆంధ్ర రాష్ట్రంలోని యువతకు ఉపాధి అవకాశాలు లేక పక్క రాష్ట్రాలకు వలసబోతున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుని హ్యాట్రిక్ విజయంతో గెలిపించుకోవాలని అన్నారు. పర్చూరు అభివృద్ధి సాంబశివరావుతోనే సాధ్యమని అన్నారు. కార్యక్రమంలో కారంచేడు గ్రామ పార్టీ అధ్యక్షులు కంభంపాటి నరేంద్ర, ఏడవ వార్డు మెంబర్ పాతూరి ఆదిలక్ష్మి, యువ నాయకుడు ప్లూటో చౌదరి, యార్లగడ్డ సాయి కృష్ణ, బోయిన శీను, విలేకర్ శీను, యార్లగడ్డ ఆంజనేయులు, పేర్ని ఆంజనేయులు, దగ్గుబాటి వెంకన్న, గద్దె సుబ్బయ్య, కొల్లా భాస్కరరావు, పెద్ద ఎత్తున మహిళా కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# విహారయాత్రలో విషాదం.. కారు బోల్తా.. ఐదుగురు విద్యార్థుల మృతి

న్యూఢిల్లీ : ఉత్తరాఖండ్‌లో ఘోరం జరిగింది. విహారయాత్రలో విషాదం చోటుచేసుకుంది. విహారయాత్ర కాస్త విషాదయాత్రగా మారిపోయింది. ఎంతో సంతోషంగా గడపాలని బయల్దేరిన వారిని మృత్యువు కబళించింది.కారు అదుపుతప్పి కొండ మీద నుంచి కిందపడడంతో ఐదుగురు విద్యార్థులు మృతిచెందగా.. మరొక విద్యార్థికి తీవ్రగాయాలు కావడంతో చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు.శనివారం ముస్సోరీలో కారు కొండమీద అదుపుతప్పి కిందపడింది. ఈ ప్రమాదంలో ఐదుగురు కళాశాల విద్యార్థులు మృతి చెందారు. నలుగురు అబ్బాయిలు, ఒక అమ్మాయితో సహా ఐదుగురు కారు ప్రమాదంలో మరణించారు. మరో అమ్మాయికి గాయాలు కావడంతో స్థానికులు ఆస్పత్రికి తరలించారు. డెహ్రాడూన్ కాలేజీకి చెందిన విద్యార్థులు ముస్సోరీకి విహారయాత్రకు వచ్చారు. అనుకోని విధంగా ప్రమాదంలో పడి ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనాస్థలి చేరుకుని సహాయ చర్యలు చేపట్టారు. మరోవైపు మరణవార్త తెలిసిన కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.డెహ్రాడూన్‌లోని కళాశాలలో చదువుతున్నారు. నలుగురు అబ్బాయిలు, ఇద్దరు అమ్మాయిలు ముస్సోరీకి విహారయాత్రకు వెళ్లి తిరిగి వస్తుండగా శనివారం ఉదయం ఈ ఘోరం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాధితులు ఉదయం 5 గంటల సమయంలో ముస్సోరీ–డెహ్రాడూన్ రహదారిపై అదుపు తప్పి పడిపోయి ఉన్నారని తెలిపారు. గాయపడిన నాన్సీ అనే మహిళ పరిస్థితి విషమంగా ఉన్నందున ఆసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నారు. గత నెల ప్రారంభంలో కూడా ఇలాంటి సంఘటనే చోటుచేసుకుంది. కారు లోయలో పడి కనీసం ముగ్గురు వ్యక్తులు మరణించారు.

# ముంబై ఎయిర్‌పోర్ట్‌లో 12 కేజీల బంగారం, నాలుగు ఐఫోన్లు పట్టివేత

ఎన్నికల వేళ మహారాష్ట్ర ముంబైలోని అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీగా బంగారం పట్టుబడింది . వేర్వేరు కేసుల్లో పది కిలోలకుపైనే బంగారాన్ని, పలు విలువైన వస్తువులను ముంబై కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.ఛత్రపతి శివాజీ హహారాజ్ ఎయిర్‌పోర్ట్ లో మొత్తం 20 కేసుల్లో 12.74 కిలోల బంగారం పట్టుబడినట్లు కస్టమ్స్ అధికారులు తెలిపారు. బంగారంతోపాటు ఖరీదైన నాలుగు ఐఫోన్లను (15 ప్రో ఫోన్లను) కూడా స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. బంగారాన్ని లోదుస్తులు, వాటర్ బాటిల్స్, శరీరంపై దొంగచాటుగా దాచి తరలిస్తున్నట్లు గుర్తించి పట్టుకున్నట్లు తెలిపారు. పట్టుబడిన బంగారం, ఐఫోన్ల విలువ సుమారు రూ.8.37 కోట్లకుపైమాటే అని అంచనా. ఈ మేరకు కేసు నమోదు చేసిన కస్టమ్స్ అధికారులు.. ఐదుగురు ప్రయాణికుల్ని అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు.

# రఘురామ ఇలాకాలో జగన్ పవర్‌ఫుల్ స్పీచ్



అమరావతి : ముఖ్యంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇవాళ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురంలో పర్యటించారు. ఐదేళ్ల పాటు పార్టీలోనే ఉంటు వైసీపీని, అధినేత జగన్ను ముప్పుతిప్పలు పెట్టిన ఎంపీ రఘురామకృష్ణరాజు ఇలాకా ఇది.అలాంటి ప్రాంతంలో జగన్ పవర్ఫుల్ స్పీచ్ ఇచ్చారు. టీడీపీని ముఖ్యంగా చంద్రబాబును జగన్ టార్గెట్ చేశారు. ఆయన చెప్పిన పథకాలు ఏవీ అమలు చేయరని ధ్వజమెత్తారు. చంద్రబాబును నమ్మితే మోసపోయినట్టేనంటూ విమర్శలు చేశారు.14 ఏళ్ల పాలించిన చంద్రబాబుకు చెప్పుకోవడానికి ఒక్కటంటే ఒక్క పథకం కూడా గుర్తుకు రాదని విమర్శించారు జగన్. చంద్రబాబు హయాంలో ఎప్పుడైనా ఇలాంటి స్కీమ్లు అమలు చేశారా అని ప్రశ్నించారు. చంద్రబాబుకు ఓటు వేస్తే చంద్రముఖి నిద్రలేస్తుందని... లకలకా అంటూ రక్తం తాగేందుకు మీ ఇంటికి వస్తుందని అన్నారు. ఆయనకు ఓటు వేయడమంటే కొండచిలువ నోట్ల తలపెట్టడమే అన్నారు.

**ఇంటింటికీ సంక్షేమం**

తమ హయాంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించామని గుర్తు చేశారు జగన్. మహిళలకు లక్షల విలువ చేసే భూములను పట్టాల రూపంలో ఇచ్చామని తెలిపారు. మూడు సార్లు సీఎంగా పని చేశానని చెప్పుకునే చంద్రబాబు ఇలాంటి మంచి పని ఒక్కటైనా చేశారా అని ప్రశ్నించారు. రైతులకు ఉచిత పంటల బీమా, 9 గంటల నాణ్యమైన ఉచిత బీమా ఇచ్చామన్నారు. గతంలో ఎప్పుడూ చూడని పరిపాలనను 59 నెలల్లో చూశారని చెప్పుకొచ్చారు.అన్ని రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చామన్నారు జగన్. లంచాలు లేకుండా వివక్ష లేకుండా పేదలకు పథకాలు అందిస్తూనే అభివృద్ధికి బాటలు వేశామన్నారు. ఎంఎస్ఎఈలకు ప్రోత్సాహకాలు ఇచ్చామన్నారు.

**రెండు బటన్స్ నొక్కండి**

పది రోజుల్లో జరగబోయే యుద్ధంలో ప్రజల భవిష్యత్కు సంబంధించినవి అని అన్నారు జగన్. పథకాలు ఇంటికి రావాలంటే ఇదే ప్రభుత్వం కొనసాగలని ప్రజలకు సూచించారు. చంద్రబాబు వస్తే ఇంటింటికీ పథకాలు రావు అని అన్నారు. విద్యాశాఖలో మార్పులు తీసుకొచ్చామని అది ప్రతి గ్రామంలో కనిపిస్తోందని... ఇంగ్లీష్ మీడియం, ఇతర సౌకర్యాలన్నీ మీ ఇంట్లో కనిపిస్తున్నాయని వివరించారు. పేదవాళ్లకు వైద్యం అందించేందుకు ఆరోగ్యశ్రీని పాతిక లక్షల వరకు విస్తరించామని... విలేజ్ క్లినిక్లు, ఫ్యామిలీ డాక్టర్ ఫెసిలిటీ కల్పించామన్నారు జగన్. నాడు నేడుతో ప్రభుత్వ ఆసుపత్రుల రూపురేఖలు మార్చేశామన్నారు. ఇలాంటి పథకాలతోపాటు మరిన్ని అందుకోవాలంటే మాత్రం రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేయాలని సూచించారు. ఇన్ని రోజులు బటన్స్ నొక్కిన తన కోసం రెండు బటన్లు నొక్కాలని పిలుపునిచ్చారు.

# మళ్లీ డైవర్షన్ గేమ్.. సీఎస్ కు చంద్రబాబు లేఖ



అమరావతి : ఏపీలో పెన్షన్ల పంపిణీ వ్యవహారం తీవ్ర సంచలనంగా మారింది. గత నెలలో సచివాలయాల వద్దకు వెటల్లి పెన్షన్లు తీసుకున్నారు లబ్ధిదారులు. ఇప్పుడు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు.పెన్షన్ల పంపిణీ మొదలై మూడు రోజులవుతున్నా.. నేటికీ బ్యాంకుల దగ్గర తెగబారెడు క్యూలైన్లు కనపడుతున్నాయి. కొంతమంది పరిస్థితి మరీ దారుణం. బ్యాంకులో పెన్షన్ పడిందో లేదో తెలియదు, సచివాలయ సిబ్బంది వచ్చి ఇస్తారో లేదో తెలియదు. ఇలాంటి వారంతా సరైన సమాచారం లేక నరకం అనుభవిస్తున్నారు. బ్యాంకు అకౌంట్లలో పెన్షన్ జమ అయినా.. కేవైసీ చేయించుకోని కారణంగా చాలామంది డబ్బు విత్ డ్రా చేసుకోలేకపోతున్నారు.చంద్రబాబు చేసిన తప్పుకి రెండు నెలలుగా వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వారి ఆగ్రహ జ్వాలల ఫలితం ఎన్నికల రోజున కచ్చితంగా కనపడుతుందని చంద్రబాబుకి కూడా అర్థమైంది. అందుకే ఆయన ప్రభుత్వాన్ని, అధికారుల్ని టార్గెట్ చేయాలని ప్రయత్నాలు మొదలు పెట్టారు. తాజాగా ఆయన ఏపీ సీఎస్ జవహర్ రెడ్డికి ఓ బహిరంగ లేఖ రాశారు. పెన్షన్ లబ్ధిదారులు కష్టాలు పడుతున్నారని, అధికార పార్టీకి లబ్ది చేకూర్చేలా వ్యవహరించడం బాధాకరమని ఆ లేఖలో పేర్కొన్నారు. ప్రజలకు మేలు చేసే అవకాశాలను కనీసం ఆలోచించడం లేదని అన్నారాయన. ఒక రాజకీయ పార్టీకి కొమ్ము కాసేలా, ప్రజల్ని ఇబ్బందులకు గురి చేసేలా నిర్ణయాలు తీసుకోవడం అభ్యంతరకరం, అత్యంత దుర్మార్గమని చంద్రబాబు ఆరోపించారు.ప్రతి నెలా ఒకటో తేదీ ఇంటికి వస్తున్న పెన్షన్ ని ఆపింది ఎవరు..? సమాధానం చంద్రబాబు.గత నెలలో సచివాలయం వద్ద పెన్షన్ ఇస్తే ఆ పద్ధతి బాగోలేదన్నది ఎవరు..? సమాధానం చంద్రబాబు.ఇప్పుడు బ్యాంకుల్లో పెన్షన్లు వేస్తే మళ్లీ నీతులు చెబుతోంది ఎవరు..? సమాధానం చంద్రబాబు..అంటే ఇక్కడ అధికారులు చంద్రబాబు చెప్పినట్టల్లా చేయాలా..? బ్యాంకుల ముందు వృద్ధులు అవస్థలు పడటానికి కారణం అయిన చంద్రబాబు, తిరిగి ఆ సమస్యలను తానే హైలైట్ చేస్తున్నట్టు సీఎస్ కి లేఖ రాయడం దేనికి..? సింపతీ కోసం ఆయన చేస్తున్న ప్రయత్నాలేవీ ఫలించవని అంటున్నారు వైసీపీ నేతలు. వృద్ధుల ఉసురు పోసుకున్న పాపం పండుతుందని, ఆ ఫలితం కచ్చితంగా ఎన్నికల్లో కనపడుతుందని హెచ్చరిస్తున్నారు.

# ఓరుగల్లు వాసికి భారాస అవకాశం




వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గానికి జరిగే ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు ఏనుగుల రాకేశ్‌రెడ్డిని తమ అభ్యర్థిగా భారాస ప్రకటించింది.మే 27న ఉప ఎన్నికకు పోలింగ్ జరగనున్న విషయం తెలిసిందే. జూన్ 5న ఫలితాలు వెలువడనున్నాయి. 2021లో జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో నాడు భారాస.. హనుమకొండ జిల్లా వేలేరు మండలం షోడషపల్లికి చెందిన పల్లా రాజేశ్వర్‌రెడ్డికి అవకాశం ఇచ్చింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన భారాస జనగామ అభ్యర్థిగా బరిలో దిగి గెలుపొందడంతో ఈ స్థానానికి ఉప ఎన్నిక జరుగుతోంది. ఉన్నత విద్యావంతుడైన ఏనుగుల రాకేశ్‌రెడ్డి స్వస్థలం హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం వంగపహాడ్. భాజపాలో ఫైర్‌బ్రాండ్‌గా పేరు తెచ్చుకున్న ఆయన నగరంలోని అనేక సమస్యలపై పోరాటాలు చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా పశ్చిమ టికెట్టు దక్కకపోవడంతో భారాసలో చేరారు.

**భాజపా అభ్యర్థి ఎవరు?**

ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు ఇప్పటికే అధికార కాంగ్రెస్ తన అభ్యర్థిగా తీన్మార్ మల్లన్న పేరును ఖరారు చేసింది. భారాస సైతం తమ అభ్యర్థి పేరును ప్రకటించింది. వీరిద్దరు రెండు రోజుల్లో తమ నామపత్రాలు దాఖలు చేయనున్నారు. భాజపా అభ్యర్థి ఎవరనేదానిపై స్పష్టత రాలేదు. అభ్యర్థిపై కమలం సైతం కసరత్తు చేస్తున్నట్టు సమాచారం. గతసారి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి బరిలో నిలిచారు. ఈసారి ఆయనకే అవకాశం ఇస్తుందా? మరో అభ్యర్థిని భాజపా పోటీలో నిలుపుతుందా అనేది తెలియాల్సి ఉంది.

# ఉల్లి ఎగుమతులకు కేంద్రం గ్రీన్ సిగ్నల్.. సీరియస్‌గా ఉన్న రైతులు.. ఎందుకంటే..



అమరావతి : శనివారం కేంద్ర ప్రభుత్వం ఉల్లి ఎగుమతులపై గతంలో ప్రకటించిన బ్యాన్ ఎత్తివేసింది. మహారాష్ట్రలో కీలక లోక్ సభ ఎన్నికలు రెండవ దశ ముందు నిర్ణయం వచ్చింది.ప్రధానంగా ఈ ప్రాంతంలో ఎక్కువ రైతులు ఉల్లి సాగును చేస్తుంటారు.కేంద్రం విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ ఉల్లిపాయ కనీస ఎగుమతి ధర టన్నుకు %వి%550గా నిర్ణయించింది. ఉల్లి ఎగుమతులపై నిషేధం విధించినప్పటికీ.. ప్రభుత్వం బంగళాదేశ్, శ్రీలంక, యూఏఈ నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు ప్రభుత్వం పరిమిత ఎగుమతులను అనుమతించింది. తమ పంటకు మంచి ధర వస్తుందని ఎగుమతులకు మోదీ సర్కార్ అనుమతించాలని ఉల్లి రైతులు, వ్యాపారులు డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే. ఇదే క్రమంలో శనగలు ఉత్పత్తి తగ్గుదల సూచలన మధ్య దిగుమతి సుంకం నుంచి మార్చి 2025 వరకు మినహాయింపు ప్రకటించబడింది. గత నెలలో చనా ధరలు దిల్లీలో గత నెలలో క్వింటాల్ ధర రూ.5,700తో పోలిస్తే 10% కంటే ఎక్కువ పెరిగి దాదాపు రూ.6,300కి చేరుకున్నాయి.ఇదే క్రమంలో శుక్రవారం కేంద్ర ప్రభుత్వం ఉల్లి ఎగుమతులపై 40 శాతం సుంకాన్ని విధిస్తున్నట్లు ప్రకటించింది. దీనిపై మహారాష్ట్రతో పాటు ఇతర రాష్ట్రాల్లోని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉల్లి ఎగుమతులపై నిషేధం ఎత్తివేత రైతుల కళ్లల్లో మోదీ సర్కార్ మట్టికొట్టడమేనని స్వాభిమాని రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సందీప్ జగ్తాప్ అన్నారు. నిషేధం ఎత్తివేసినట్లు కనిపిస్తున్నా ఎగుమతి సుంకం కొనసాగించటాన్ని తప్పుపట్టారు. నేపథ్యంలో మహారాష్ట్రలో ఉల్లిగడ్డపై ప్రజాభిప్రాయం కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా మారింది. అందుకే భయంతో బీజేపీ ప్రభుత్వం రైతులను వెర్రివాళ్లను చేసేందుకు ఉల్లి ఎగుమతి నిషేధాన్ని ఎత్తివేత వార్తను ప్రచారంలోకి తీసుకొచ్చిందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ నిర్ణయం రైతులకు అనుకూలంగా లేదని, ఉల్లి ధరలు పాతాళానికి పడిపోయాయని సందీప్ జగ్తాప్ అన్నారు. ఎర్ర ఉల్లిని పూర్తిగా గిట్టుబాటు ధరకే విక్రయిస్తున్నారని, ఇప్పుడు వేసవిలో ఉల్లిని సగం మంది రైతులు విక్రయించారని పేర్కొన్నారు. ఇలాంటి సమయంలో ఈ నిర్ణయం రైతులకు మేలు చేయదని చెప్పారు. ఇది ఎన్నికల జిమ్మిక్కు మాత్రమేనని జగ్తాప్ విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు నిజంగా న్యాయం చేయాలనుకుంటే ఎగుమతి సుంకాన్ని తొలగించాలని పేర్కొన్నారు.

# నకిలీ పత్రాలతో 23.78 కోట్ల జీఎస్టీ రిఫండ్!




హైదరాబాద్,: వాణిజ్య పన్నుల విభాగంలో మరోసారి అక్రమాలు వెలుగు చూశాయి. నకిలీ పత్రాలు సృష్టించి పెద్దమొత్తంలో జీఎస్టీ రిఫండ్ పొందడంలో నిందితుడికి వాణిజ్య పన్నుల విభాగం అధికారులు సహకరించారు.ఈ వ్యవహారంలో నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేయగా.. తాను అధికారులకు లంచాలు ఇచ్చానని, వారిపై చర్యలు తీసుకోవాలంటూ నిందితుడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్, స్పెషల్ చీఫ్ సెక్రటరీకి ఫిర్యాదు చేశాడు. విచారణలో ఇంటి దొంగల ప్రమేయం బయటపడింది. దీంతో హైదరాబాద్ సీసీఎస్ పోలీసులు శుక్రవారం నలుగురు వాణిజ్య పన్నుల శాఖ అధికారుల్ని అరెస్ట్ చేయడం సంచలనంగా మారింది. వేమిరెడ్డి రాజారమేష్ రెడ్డి.. వివర్ధ ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో విద్యుత్ వాహనాల యూనిట్ ఏర్పాటు చేశాడు. ఆ సంస్థకు ఆయన మేనేజింగ్ డైరెక్టర్‌గా కొనసాగుతున్నారు. వ్యాపార లావాదేవీలకు సంబంధించి చెల్లించిన జీఎస్టీ రిఫండ్ కోసం నకిలీ పత్రాలు సృష్టించి ఏకంగా రూ.23.78 కోట్ల రిఫండ్ పొందాడు. ఈ రిఫండ్‌లో మోసం జరిగినట్లు గుర్తించిన అధికారులు హైదరాబాద్ సీసీఎస్ పోలీసులకు గత మార్చిలో ఫిర్యాదు చేశారు.కేసు నమోదు చేసిన పోలీసులు రాజారమేష్ రెడ్డిని అరెస్ట్ చేశారు. వాణిజ్య పన్నుల విభాగం అధికారులు నిర్వహించిన తనిఖీల్లో రాజారమేష్ జీఎస్టీ రీఫండ్‌కు పత్రాల్లో పేర్కొన్న కొన్ని యూనిట్లు అసలు అక్కడ లేనట్లు గుర్తించారు. కాగా సీసీఎస్ పోలీసులు తనను అరెస్ట్ చేయడంతో రాజారమేష్ రెడ్డి జీఎస్టీ రిఫండ్ కోసం తాను అధికారులకు లంచాలు ఇచ్చానని, ఎవరెవరికెంత ఇచ్చిందీ వివరిస్తూ సీఎస్, వాణిజ్య పన్నుల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, కమిషనర్‌కు ఫిర్యాదు చేశాడు. దీంతో విచారణ జరిపిన పోలీసులు రాజారమేష్ జీఎస్టీ రిఫండ్‌కు సహకరించిన పి.స్వర్ణ కుమార్, డిప్యూటీ కమిషనర్ జీఎస్టీ (నల్లగొండ డివిజన్)బీ పొదిల విశ్వ కిరణ్, అసిస్టెంట్ కమిషనర్ (స్టేట్ ట్యాక్సెస్) మాదాపూర్–1 సర్కిల్‌బీ కె. వేణుగోపాల్, అసిస్టెంట్ కమిషనర్(స్టేట్ ట్యాక్సెస్) నాంపల్లి–1 సర్కిల్‌బీ వి.వెంకట రమణ, డిప్యూటీ స్టేట్ ట్యాక్స్ ఆఫీసర్ జీఎస్టీలను శుక్రవారం అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. ఈ వ్యవహారంలో గత మార్చిలో సీసీఎస్ పోలీసులకు ఫిర్యాదు చేసిన విశ్వ కిరణ్‌నూ అరెస్ట్ చేయడం గమనార్హం. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నాడు పోలీసులకు ఫిర్యాదు చేసినా ఈ కేసులో అతని ప్రమేయం ఉన్నట్లు తేలడంతో అరెస్ట్ చేశారు.

# ఈసీ సీరియస్.. కేంద్ర హెూంమంత్రి అమిత్ షాపై కేసు నమోదు..



హైదరాబాద్ : కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ఇటీవల తెలంగాణ లో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించారంటూ ఈసీకి ఫిర్యాదులు అందాయి.ఈక్రమంలో దీనిపై ఈసీ సీరియస్ అయ్యింది. కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ఇటీవల తెలంగాణలో పర్యటించారు. ఆ సమయంలో ఎన్నికల ప్రచారంలో కోడ్ ను ఉల్లంఘించారని కాంగ్రెస్ కు చెందిన నేత నిరంజన్ ఈసీకి ఫిర్యాదు చేశారు. ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించి, అమిత్ షా చిన్నారులతో కూడా ఎన్నికల ప్రచారం చేయించారంటూ నిరంజన్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై స్పందించిన ఈసీ వెంటనే కేసు నమోదు చేయాలని హైదరాబాద్ సీపీని ఆదేశించింది.మే 1 వ తేదీన అమిత్ షా.. బీజేపీ హైదరాబాద్ ఎంపీ అభ్యర్థి మాధవీలతకు మద్దతుగ లాల్ దర్వాజ నుంచి సుధా టాకీస్ వరకు రోడ్ షో నిర్వహించారు. ఈ సభలో.. నిబంధలనలకు విరుద్ధంగా రోడ్ షోలో చిన్నారులు పాల్గొన్నట్లు తెలుస్తోంది. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఎంపీ అభ్యర్థి మాధవీలత, సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి కిషన్ రెడ్డి, గోషా మహల్ ఎమ్మెల్యే రాజాసింగ్, స్థానిక నేతలు యమన్ సింగ్ పై కూడా కేసులు నమోదు చేసినట్లు తెలుస్తోంది. ఇటీవల కేంద్ర హెూంమంత్రి అమిత్ షా మార్ఫింగ్ వీడియో ప్రస్తుతం తీవ్ర దుమారంగా మారిన విషయం తెలిసిందే. దీనిపై ఢిల్లీ పోలీసులు రంగంలోకి దిగి పలువురు కాంగ్రెస్ కు చెందిన సోషల్ మీడియాను హ్యాండిల్ చేసే వారికి నోటీసులు ఇచ్చారు.అంతేకాకుండా.. ప్రస్తుతం ఢిల్లీ పోలీసులు హైదరబాద్ లో మకాం వేసినట్లు తెలుస్తోంది. అదే విధంగా ఘటనపై సీఎంకు కూడా ఢిల్లీ పోలీసులు నోటీసులు జారీచేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి తన లీగర్ సెల్ ద్వారా ప్రత్యేంగా వివరణ ఇచ్చుకున్నారు. ప్రస్తుతం ఎన్నికల ప్రచారం నేపథ్యంలో విచారణకు హాజరు కాలేనంటూ తన లాయర్.. సౌమ్యా గుప్తా ద్వారా ఢిల్లీ పోలీసులకు వివరణ ఇచ్చుకున్నారు. ఈ క్రమంలో ప్రస్తుతం తెలంగాణలో మరోసారి ఢిల్లీ పోలీసులు హైదరాబాద్ కు రావడం తీవ్ర చర్చకు దారితీసింది.బీజేపీని అన్ని విధాలుగా గట్టిగా ఎదురు దాడి చేస్తున్నానని, సోషల్ మీడియాలో కూడా ప్రశ్నించినందుకు తనపై , గాంధీభవన్ నేతలపై ఢిల్లీ పోలీసులను పంపి నోటీసులు ఇప్పించారన్నారు. ఒకప్పుడు.. బీజేపీ ఈడీ, సీబీఐ దర్యాప్తు సంస్థలను పంపేదని ఇప్పుడు బీజేపీ ట్రెండ్ మార్చిందని సెటైర్ వేశారు. ఈసారి ఢిల్లీ పోలీసులను ముందుగా మోదీ టీమ్ రంగంలోకి దింపిందని అన్నారు. కాంగ్రెస్ తన లీగల్ సెల్ ను ఢిల్లీకి పంపించారు.

# వైవాహిక స్థితి ఏదైనప్పటికీ... వయోజనులైన ఇద్దరు ఇష్టపడితే నేరం కాదు: హైకోర్టు




దిల్లీ: వివాహితులైన భార్యాభర్తల మధ్యే శారీరక సంబంధాలు ఉండాలన్నది సమాజం నిర్ణయించుకున్న ఆదర్శ నియమమని దిల్లీ హైకోర్టు తెలిపింది. ఈ నియమం ఎలా ఉన్నప్పటికీ, వారి వైవాహిక స్థితి ఏదైనప్పటికీ పరస్పర అంగీకారంతో అటువంటి సంబంధాన్ని ఇద్దరు వయోజనులు కలిగి ఉన్నట్లయితే దానిని నేరంగా పరిగణించలేమని పేర్కొంది.ఫిర్యాదుదారైన మహిళ...తనను కలుస్తున్న పురుషుడికి అప్పటికే వివాహమైందని తెలిసినా ఆ బంధాన్ని ఇష్టపడి కొనసాగిస్తూ అతడు తనను నమ్మించి మోసం చేశాడని ఆరోపించడంలో అర్థంలేదని జస్టిస్ అమిత్ మహాజన్ స్పష్టం చేశారు. తనను బలవంతపెట్టాడని ఆమె ఫిర్యాదు చేసినా నేరంగా పరిగణనలోకి తీసుకోలేమని అభిప్రాయపడ్డారు. మహిళ ఫిర్యాదు ఆధారంగా అరెస్టైన 34 ఏళ్ల వ్యక్తికి మరో మహిళతో వివాహమై ఇద్దరు పిల్లలు ఉన్నారని తెలిపారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

# అధికారంలోకి వచ్చిన వెంటనే తొలి సంతకం అదే..!

అమరావతి : ఆంధ్రప్రదేశ్లోని ఎన్నికల యుద్ధం మాటలు యుద్ధంగా రోజురోజుకి పెరుగుతూనే ఉంది.. ముఖ్యంగా అటు వైసిపి టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ పనులు చేస్తామంటూ దూకుడు చూపిస్తున్నారు. ఇటీవల చంద్రబాబు కూడా తన మొదటి సంతకం భూ సర్వేలన్నీ రద్దు చేస్తానని కూడా తెలిపారు.. అలాగే పింఛన్ల పెంపు వంటి వాటి పైన కూడా చేస్తానంటూ వెల్లడించారు.. ఇప్పుడు తాజాగా సీఎం జగన్ మాట్లాడుతూ తాను అధికారంలోకి వచ్చిన వెంటనే తన మొదటి సంతకం వాలంటరీలను పునరుద్ధరించడమే అన్నట్లుగా తెలియజేశారు.. ఇటీవలే ప్రకాశం జిల్లాలోని కనిగిరిలో నిర్వహించిన సభలో జగన్ మాట్లాడుతూ తాను అధికారంలోకి వస్తే ఇంటి వద్దకి నేరుగా పెన్షన్ పంపిణీ మళ్ళీ చేస్తానంటూ తెలిపారు.. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని పథకాలు మళ్లీ అమలు అవుతాయని కాబట్టి ప్రజలు ఆలోచించి ఓటు వేయమని కోరుతున్నాం అంటూ వెల్లడించారు.. ఎప్పుడైతే చంద్రబాబు పాపిష్టి కళ్ళు పడ్డాయో అప్పటినుంచి పెన్షన్ అందుకోవడంలో చాలామంది లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని కూడా వెల్లడించారు సీఎం జగన్. ప్రతినెల 1వ తారీఖున సూర్యుడు ఉదయించే లోపు కచ్చితంగా పెన్షన్ మీ ఇంటి ముందు ఉండేది కానీ ఇప్పుడు ఆగిపోయిందని వెల్లడించారు. చంద్రబాబు వల్లే బ్యాంకుల చుట్టూ వృద్ధులు తిరిగి ఎండలో నడిరోడ్డు పైన పడేలా చేశారంటూ కూడా విమర్శించారు. 14 ఏళ్లుగా చంద్రబాబు పాలన ప్రజలు చూశారని తన పాలన 57 నెలలలోనే చూశారని తెలిపారు.. తాను చేసిన 14 ఏళ్లలో ఏ రోజైన పెన్షన్లకు ఇంటి వద్దకు డబ్బులు పంపారా చంద్రబాబు అంటూ నిలదీశారు.. కేవలం ఒక్క నెల ఓపిక పట్టండి మళ్లీ అధికారంలోకి వస్తామంటూ తెలిపారు జగన్.. మూడుసార్లు సీఎం అయ్యారని చెప్పుకుంటున్న ఓ పెద్దమనిషి నువ్వు చెప్పుకోవడానికి ఏ పథకమైన ఉందా అంటూ అడుగుతున్నాను అంటూ నిలదీశారు. 2014లో మేనిఫెస్టో చూపించి ప్రజలను మోసం చేస్తున్నారంటూ తెలిపారు జగన్.

# వచ్చాకే విద్యాసంస్థలలో మార్పు వచ్చిందా..?

అమరావతి : ఆంధ్రప్రదేశ్లోని ఎన్నికల సమయం దగ్గర పడుతున్న కొద్దీ అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీ అధినేతలు నేతలు సైతం పోటాపోటీ గాని ప్రచారం చేస్తూ ముందుకు వెళుతున్నారు. ముఖ్యంగా గతంలో వైసిపిపార్టీ చేసిన మంచి పనులను సైతం తెలియజేస్తూ ఉండగా ప్రతిపక్ష పార్టీ తాము అధికారంలోకి వస్తే అంతకుమించి పనులు చేస్తామంటూ కూడా తెలియజేస్తూ దూసుకుపోతున్నారు.. అయితే ముఖ్యంగా సీఎం జగన్ 2019లో అధికారంలోకి చేపట్టడం వల్ల విద్యాసంస్థలలో కూడా మార్పులు వచ్చాయని విషయం అందరికీ తెలిసిన విషయమే.. ఇప్పుడు తాజాగా మరొక విషయం వైరల్ గా మారుతోంది వాటి గురించి చూద్దాం. వైద్యానికి సంబంధించి తాజాగా నారాయణ విద్యాసంస్థలకు సంబంధించి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఒప్పుకుంటూ .. నిజంగా ఇది జరిగిందా అనే విషయం ప్రజలలో ప్రశ్నగా మారుతోంది. అసలు విషయంలోకి వెళ్తే.. చంద్రబాబు గారి టైంలో రూ.20 లక్షల వరకు నారాయణ విద్యాసంస్థలలో ఫీజు ఉండేదట.. దానిని మార్చారు జగన్ వచ్చి అంటూ తెలుపుతున్నారు. పీజీ క్యాటగిరి ఫీజు చంద్రబాబు రాకముందు సంవత్సరానికి రూ .5లక్షల రూపాయలు ఉండేదట. చంద్రబాబు వచ్చాక 25 లక్షల రూపాయలు అయ్యిందట. బి కేటగిరి ఎంబీబీఎస్ కి.. 2,40,000 నుంచి.. మొదట పది లక్షలు.. ఆ తర్వాత 11 లక్షల 50 వేల వరకు పెంచారట. ఇది నిజం అని చెప్పి పలువురు విద్యార్థులు కూడా తెలియజేస్తున్నారు.. అలాగే జగన్ వల్ల బి క్యాటగిరి ,%ూ% కేటగిరి సీట్లు కాస్ట్ తగ్గించేశారని.. ఫీజులు విషయంలో ఎవరికి వారు నిజాలు చెప్పేస్తే ఉన్నారు దీన్ని బట్టి చూస్తే జగన్ వచ్చిన తర్వాత ఈ మార్పులు కనిపిస్తున్నాయని కూడా విద్యార్థులు తెలియజేస్తున్నారు. అంతేకాకుండా గ్రామాలలో ఉండే స్కూల్లు కాలేజీలు సైతం సరికొత్త హంగులతో రూపుదిద్దుకుంటున్నాయని చాలామంది ప్రజలు కూడా చెప్పుకుంటున్నారు. ముఖ్యంగా విద్యార్థులకు కావాల్సిన భోజనం దుస్తులు పుస్తకాలు వంటివి కూడా ఇస్తున్నారు. మరి ఇదంతా కేవలం జగన్ వల్లే సాధ్యమైందని కూడా చెప్పవచ్చు.

# త్వరలో టీడీపీ ఆఫీసుకి తాళం.. కేశినేని నాని సంచలన వ్యాఖ్యలు..




అమరావతి : ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణంలో విజయవాడ ఎంపీ అభ్యర్థి కేశినేని నాని ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తంగిరాల సౌమ్యది బలహీన నాయకత్వం..తెలుగుదేశం పార్టీ నందిగామలో భూస్థాపితం అవుతుందన్నారు. ఇంగీత జ్ఞానం లేని సౌమ్య, నాపై అనుచిత వ్యాఖ్యల్ని ఖండిస్తున్నాను.. నియోజకవర్గ అభివృద్ధికి నిధులు ఇస్తే, తెలుగుదేశం పార్టీలో ఉండి వైసీపీ ఎమ్మెల్యేలతో మాట్లాడటం ఏంటని.. ఒక ఇంటర్వ్యూలో తనపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని కేశినేని నాని తీవ్రంగా ఖండించారు. అయితే, చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి త్వరలో తాళం వేసి.. ఆయన హైదరాబాద్ కు జంప్ అవుతారని వైసీపీ ఎంపీ అభ్యర్థి కేశినేని నాని చెప్పుకొచ్చారు. అలాగే, బీజేపీలో తెలుగుదేశాన్ని కూడా విలీనం చేస్తారన్నారు. బీజేపీ, చంద్రబాబును నమ్మదు.. టీడీపీ- జనసేన విడుదల చేసిన మేనిఫెస్టో అంత మోసపూరితంగా ఉందని ఆయన విమర్శలు గుప్పించారు. ప్రతి ఎన్నికల బూతు నుంచి అధిక మెజార్టీతో వైసీపీని గెలిపించాలి.. తెలుగుదేశం త్వరలో మూతపడుతుంది.. నందిగామ ప్రాంతాన్ని అభివృద్ధి చేసింది స్వర్గీయ దేవినేని వెంకటరమణ అదే అడుగు జాడల్లో మొండితోక బ్రదర్స్ కొనసాగిస్తున్నారు.. దేవినేని ఉమా చచ్చిన పాము.. రాజకీయ బిక్ష పెట్టిన దేవినేని ఉమకు సీటు ఇవ్వకపోతే.. కనీసం పరామర్శించడానికి తంగిరాల సౌమ్య రాకపోవడం విశ్వాసఘాతకం అని కేశినేని నాని మండిపడ్డారు.

# గ్రీన్ మైల్స్ లాయల్టీ క్లబ్‌ను ప్రారంభించిన హైదరాబాద్ మెట్రో



హైదరాబాద్ : ఎల్అండ్‌టి హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ (ఎల్ అండ్ టిఎమ్ఆర్‌హెచ్ఎల్) శుక్రవారం ప్రారంభించినప్పటి నుండి 50 కోట్ల మంది ప్రయాణికుల ప్రయాణాలను పూర్తి చేయడంతో మైలురాయిని సాధించినట్లు ప్రకటించింది మరియు తొలిసారిగా గ్రీన్ మైల్స్ లాయల్టీ క్లబ్‌ను ఆవిష్కరించింది. ఈ చొరవ యొక్క బహుళ ప్రయోజనాలలో, సాధారణ ప్రయాణీకులు ఉచిత ప్రయాణాలు, సరుకులు మరియు లక్కీ డ్రా బహుమతులు వంటి రివార్డ్‌లను రీడీమ్ చేయవచ్చు. మెట్రో వినియోగాన్ని ప్రోత్సహించడం ద్వారా, మరింత సుస్థిరమైన రవాణా విధానం వైపు మళ్లడాన్ని ప్రోత్సహించడం కూడా ప్రోగ్రామ్ లక్ష్యం. 50వ కోట్ల ప్రయాణీకురాలు రాజశ్రీని అభినందిస్తూ, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్‌వీఎస్ రెడ్డి మాట్లాడుతూ, “ఈ విజయం హైదరాబాద్ మెట్రోపై సురక్షితమైన, నమ్మదగిన మరియు సౌకర్యవంతమైన ప్రయాణ మార్గంగా పెరుగుతున్న నమ్మకం మరియు ప్రాధాన్యతను ప్రతిబింబిస్తుంది” అని అన్నారు. ఈ కార్యక్రమం ప్రయాణం కోసం స్మార్ట్ కార్డ్‌లను ఉపయోగించే ప్రయాణీకులందరికీ అందుబాటులో ఉంటుంది మరియు మూడు లాయల్టీ బ్యాండ్‌లను కలిగి ఉంది %-% సిల్వర్, గోల్డ్ మరియు ప్లాటినం. ట్రిప్‌లు క్యాలెండర్ నెలలో లెక్కించబడతాయి మరియు నిర్దిష్ట రివార్డ్ టైర్‌లకు అర్హత సాధించడానికి ప్రయాణికులు వరుసగా మూడు నెలల పాటు అవసరమైన ట్రిప్పుల సంఖ్యను నిర్వహించాలి.

# భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 85, 86 దుర్వినియోగాన్ని నివారించాలి



దిల్లీ: మహిళల పట్ల క్రూరత్వ చర్యలను అడ్డుకొనే లక్ష్యంతో భారతీయ న్యాయ సంహితలో చేర్చిన సెక్షన్ 85, 86 దుర్వినియోగాన్ని నివారించాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. అసత్య, అతిశయోక్త ఫిర్యాదులతో ఆచరణలో ఎదురవుతున్న సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఈ సూచన చేస్తున్నట్లు జస్టిస్ జె.బి.పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్ర ధర్మాసనం తెలిపింది. జులై ఒకటి నుంచి భారతీయ న్యాయ సంహిత అమలులోకి రానున్న దృష్ట్యా ఈ లోపే సెక్షన్ 85, 86లకు తగిన మార్పులు చేయాలని పేర్కొంది. సెక్షన్ 85 ప్రకారం...భార్యను హింసించిన భర్త, అతని తరఫు బంధువులకు మూడేళ్ల వరకు జైలు, జరిమానా విధించవచ్చు. సెక్షన్ 86...క్రూరత్వ నిర్వచనాన్ని శారీరక, మానసిక హింసకు వర్తింపజేస్తోంది. వరకట్న నిరోధక చట్టాన్ని పునఃపరిశీలించాలని కేంద్రానికి 14 ఏళ్ల కిత్రం సర్వోన్నత న్యాయస్థానం సూచించిన విషయాన్ని ధర్మాసనం ఈ సందర్భంగా గుర్తు చేసింది. భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 85, 86 ప్రస్తుత ఐపీసీ సెక్షన్ ‘498ఎ’ను పోలి ఉన్నవేనని తెలిపింది.

# జన గణన చేయకపోవడంలో అంతర్యమేంటి?: బీజేపీ, బీఆర్ఎస్‌పై రేవంత్ తీవ్ర విమర్శలు

ధర్మపురి: తెలంగాణపై కేంద్రంలోని బీజేపీ సర్కారుది సవతి తల్లి ప్రేమ చూపిస్తోందన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు మద్దతుగా శుక్రవారం ధర్మపురిలో నిర్వహించిన జనజాతర సభలో సీఎం రేవంత్ ప్రసంగించారు. ఈ సందర్భంగా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై విమర్శలు గుప్పించారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు. పోటీ చేసే అభ్యర్థి లేక ధర్మపురి ప్రజలు తిరస్కరించిన కొప్పుల ఈశ్వర్‌నే మళ్లీ ఎంపీ అభ్యర్థిగా బీఆర్ఎస్ నిలబెట్టిందని రేవంత్ విమర్శించారు. మరోవైపు, బీజేపీ నేతలు నోరు తెరిస్తే అబద్ధాలు చెబుతున్నారని ఆరోపించారు. మోడీ వాట్సాప్ వర్సిటీలో అన్నీ అబద్ధాలే ప్రచారం చేస్తున్నారన్నారు. పదేళ్లు దేశ ప్రధానిగా ఉన్న మోడీ, ఐదేళ్లు కేంద్రమంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి రాష్ట్రానికి ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు.

# చంద్రబాబు, పవన్ సమర్థతకు ప్రధాని మోదీ పరీక్ష..!



అమరావతి : ఏపీలో ఎన్నికల పోరు పతాక స్థాయికి చేరింది. పోలింగ్ కు కౌంట్ డౌన్ మొదలైంది. ప్రచారంలో పార్టీల అధినేతలు దూకుడుగా వ్యవహరిస్తున్నారు. ఇదే సమయంలో ప్రధాని మోదీ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఏపీలో ప్రచారానికి వస్తున్నారు. ఇదే సమయంలో పొత్తులో భాగంగా బీజేపీ ఏపీలో ఎన్ని సీట్లు గెలుస్తామే అంశం పైన ఆరా తీస్తోంది. బీజేపీకి ఎంపీ సీట్లు కీలకం. దీంతో..ప్రధాని మోదీ 400 ఎంపీ సీట్ల టార్గెట్ లో చంద్రబాబు, పవన్ కు బిగ్ టాస్క్ అప్పగించారు. అదే ఇప్పుడు వారి సమర్థతకు పరీక్షగా మారుతోంది.

**మారుతున్న లెక్కలు :** ఏపీలో పొత్తులో భాగంగా బీజేపీ 6 ఎంపీ, 10 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేస్తోంది. బీజేపీ పోటీ చేస్తున్న ఆరు పార్లమెంట్ నియోజకవర్గాల్లో ప్రధాని మోదీ మూడు పార్లమెంట్ సెగ్మెంట్లలో రెండు రోజుల పాటు పర్యటన చేయనున్నారు. మే 6న మధ్యాహ్నం రాజమండ్రి బీజేపీ పార్లమెంటు అభ్యర్థి దగ్గుబాటి పురంధేశ్వరి, ఎమ్మెల్యే అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ సభలో ప్రసంగించనున్నారు. సాయంత్రం 5.45 గంటల విశాఖపట్నం ఎయిర్ పోర్టుకు చేరుకోనున్నారు. అదే రోజు సాయంత్రం అనకాపల్లిలో సీఎం రమేష్, ఎమ్మెల్యే అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాల్సిందిగా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. 8న రాజంపేట పార్లమెంట్, అదే రోజు సాయంత్రం విజయవాడలో జరిగే రోడ్ షోలోప్రధాని పాల్గొంటారు.

**బీజేపీకి కీలకం:** ప్రధానితో పాటుగా ప్రచార సభల్లో చంద్రబాబు, పవన్ పాల్గొంటారు. ఏపీలో మూడు పార్టీల కలయికతో రాష్ట్రంలో అధికారంలోకి రావటంతో పాటుగా మెజార్టీ ఎంపీ స్థానాలు గెలుస్తామని పొత్తు సమయంలో బీజేపీ నేతల వద్ద చంద్రబాబు, పవన్ చెప్పుకొచ్చారు. వైసీపీ పైన ప్రజలు వ్యతిరేకతతో ఉన్నారని..కూటమికి పట్టం కడతారని విశ్లేషించారు. ఇక..ఇప్పుడు బీజేపీ పోటీ చేస్తున్న ఆరు ఎంపీ స్థానాలతో పాటుగా మెజార్టీ ఎంపీ సీట్లు గెలిపించటం చంద్రబాబు, పవన్ సమర్థతకు పరీక్షగా నిలుస్తుంది. దేశ వ్యాప్తంగా 400 సీట్లలో గెలవాలని మోదీ లక్ష్యంగా ఫిక్స్ చేసుకున్నారు. దీంతో..కూటమి పార్టీలు మెజార్టీ ఎంపీ సీట్లు గెలిచి ప్రధాని ఇచ్చిన టాస్క్ లో చంద్రబాబు, పవన్ తమ సత్తా చాటుకోవాల్సి వస్తోంది.

**సమర్ధతకు పరీక్ష :** కేంద్రంలో తిరిగి ఎన్డీఏ అధికారంలోకి వస్తుందనే అంచనాలు ఉన్నాయి. మెజార్టీ తగ్గినా ఎన్డీఏ ప్రభుత్వం ఖాయమని టీడీపీ నేతలు భావిస్తున్నారు. రాష్ట్రంలో అధికారం ఎంత ముఖ్యమో..బీజేపీతో సత్సంబంధాలు అంతే అవసరమనే అభిప్రాయంతో ఉన్నారు. అయితే, బీజేపీ పోటీ చేస్తున్న ఆరు ఎంపీ స్థానాల్లో ఆ పార్టీ గెలిచే సీట్లు..దక్కించుకొనే ఓట్లు...రెండు పార్టీల నుంచి ఓట్ల బదిలీ కీలకం కానుంది. బీజేపీ అభ్యర్దుల గెలుపు కోసం చంద్రబాబు, పవన్ చేసిన ప్రయత్నాలు బీజేపీ పరిగణలోకి తీసుకోనుంది. దీంత..మూడు పార్టీల కలయిక తో బలమైన కూటమిగా చెబుతున్న సమయంలో సాధించే సీట్లు ఇప్పుడు కేంద్రం వద్ద చంద్రబాబు, పవన్ సమర్థకు కొలమానంగా మారనుంది.

# వైఎస్ జగన్ తాడేపల్లి ఇంట్లో వాస్తు మార్పులు.. కారణం ఇదేనా!



అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నికల సమయంలో ప్రచ్ఛన్న యుద్ధం హోరాహోరీగా సాగుతుంది. అధికార ప్రతిపక్ష పార్టీల నేతలు ప్రజాక్షేత్రంలోకి వెళుతూ ఒకరిపై ఒకరు సంచలన ఆరోపణలు చేసుకుంటూ రాజకీయాలను రసవత్తరంగా మారుస్తున్నారు. ముఖ్యంగా ఏపీ సీఎం వైఎస్ జగన్ మళ్లీ అధికారంలోకి రావాలని శతవిధాల ప్రయత్నం చేస్తున్నారు. వైనాట్ 200 అంటూ ఎన్నికల ప్రచారాన్ని సాగిస్తున్న జగన్ ఇంత బిజీ షెడ్యూల్ లోను తాడేపల్లిలోని ఆయన నివాసంలో వాస్తుమార్పులపై దృష్టి పెట్టారు.

**జగన్ నివాసంలో వాస్తు మార్పులు**

తాడేపల్లిలోని జగన్ నివాసంలో వాస్తు మార్పులు జరుగుతున్న కారణంగా ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా దీనిపై ఆసక్తికర చర్చ జరుగుతుంది. జగన్ ఈ సమయంలో వాస్తు మార్పులు ఎందుకు చేస్తున్నారు? జగన్ ఇంటి వాస్తు దోషం ఆయనకు ఎన్నికలలో ఎఫెక్ట్ చేస్తుందా? లేదంటే ఇంత హడావుడిగా వాస్తు మార్పులు చేయాల్సిన అవసరం ఏంటి? అన్నది ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తికరంగా మారింది.

**జగన్ ఇంటి ప్రహరీలో వాస్తు మార్పులు**

రాష్ట్రవ్యాప్తంగా వైసిపి అనుకూల వాతావరణం కోసం తీవ్రంగా ప్రయత్నం చేస్తున్న జగన్ ఏ చిన్నఅంశాన్ని కూడా వదిలిపెట్టకుండా జాగ్రత్త పడుతున్నారు. అభ్యర్థుల ఎంపిక నుండి, ఎన్నికల ప్రచారం మాత్రమే కాకుండా, ఇంటి వాస్తులోపాలపైన కూడా దృష్టిపెట్టి సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నారు. జగన్ ఇంటి వాస్తుమార్పులలో భాగంగా వాస్తు పండితులను పిలిపించగా వారు జగన్ ఇంటి చుట్టూ ఎత్తుగా నిర్మించిన ఇనుపకట్టడాన్ని ఒక మూల తొలగించాలని జగన్ కు సూచించినట్లు సమాచారం.

**ఇంట్లో ఎవరూ కనిపించకుండా ఎత్తైన ఇనుప కట్టడం నిర్మించిన జగన్**

ఇక ఆ పనిని బుధవారం నుంచి ముమ్మరంగా చేస్తున్నట్టు సీఎం క్యాంప్ కార్యాలయ వర్గాలు చెబుతున్నాయి. తాడేపల్లి లో సీఎం క్యాంపు కార్యాలయ భవనాలు పక్కపక్కనే ఉంటాయి. ఇక వాటికి సమీపంలోని ప్రైవేట్ వ్యక్తులకు చెందిన విల్లాలు, అపార్ట్మెంట్లు ఉన్నాయి. అయితే ఈ విల్లాలు, అపార్ట్మెంట్లలో నుంచి చూస్తే స్పష్టంగా కనిపిస్తారన్న ఉద్దేశంతో చాలా కాలం క్రితం బలమైన ఎత్తైన ఇనుప కట్టడాన్ని నిర్మించారు.

**జగన్ అదృష్టానికి అడ్డంకిగా మారిన ఇనుప కంచె?**

లోపల ఏమీ కనపడకుండా చీమ కూడా చొరబడకుండా దానిని చాలా బందోబస్తుగా నిర్మించారు. అయితే ఇప్పుడు ఇంటి చుట్టూ చాలా ఎత్తుగా నిర్మించిన ఇనుప కంచె సీఎం జగన్ అదృష్టానికి అడ్డంకిగా మారుతుంది అని వాస్తు నిపుణులు చెప్పిన సలహా మేరకు ఇనుప ప్రహరీని ఒక వైపున తొలగిస్తున్నారు.

**వైసీపీ శ్రేణుల్లో ఆసక్తికర చర్చ**

బుధవారం రాత్రి నుంచి వెల్డర్లు, కార్మికులు ఆ పని చేస్తున్నారు. దాన్ని సీఎం స్వయంగా పర్యవేక్షిస్తున్నట్టు కూడా సమాచారం. ఇంత బిజీ షెడ్యూల్లో సీఎం జగన్మోహన్ రెడ్డి ఈ ఇనుప కంచెను తొలగించాల్సిన అవసరం ఏమిటి? దీని వెనుక ఉన్న మతలబు ఏమిటి? అన్నది ముఖ్యంగా రాజకీయ వర్గాల్లో, ముఖ్యంగా వైసీపీ శ్రేణుల్లో ఆసక్తికర చర్చకు కారణంగా మారింది.

# తిరుపతికి వరం ప్రకటించిన నరేంద్రమోడీ



అమరావతి : పాఠశాలలకు, కళాశాలలకు వేసవి సెలవులు ఇచ్చేశారు. సొంతూళ్లకు వెళ్లేందుకు అందరూ సిద్ధమవుతున్నారు. రైల్వేస్టేషన్లలో ప్రయాణికుల రద్దీ రోజురోజుకు పెరుగుతోంది. సెలవులు రాగానే ఎక్కువమంది కుటుంబ సమేతంగా తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు మొగ్గుచూపుతారు. తిరుపతి వెళ్లే ఏ రైలు చూసినా రిజర్వేషన్ దొరకడం కష్టమవుతోంది. దీన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులు తిరుమల భక్తుల కోసం ప్రత్యేక రైలును ప్రకటించారు. సికింద్రాబాద్ నుంచి తిరుపతికి, తిరుపతి నుంచి సికింద్రాబాద్ కు ఒక్కో సర్వీస్ చొప్పున ఈ రైలు అందుబాటులోకి వచ్చింది. నెంబర్ 07489 రైలు సికింద్రాబాద్ నుంచి తిరుపతికి మే 11వ తేదీన అందుబాటులో ఉంటుంది. రాత్రి 10.05 గంటలకు సికింద్రాబాద్‌లో బయల్దేరి తర్వాత రోజు ఉదయం 9.30 గంటలకు తిరుపతికి చేరుకుంటుంది. కాచిగూడ, ఉందానగర్, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, వనపర్తి రోడ్, గద్వాల, రాయిచూర్ జంక్షన్, మంత్రాలయం రోడ్, ఆదోని, గుత్తి, తాడిపత్రి, ఎర్రగుంట్ల, కడప, రాజంపేట, రేణిగుంట స్టేషన్లలో ఆగుతుంది. నెంబర్ 07490 తిరుపతి నుంచి సికింద్రాబాద్‌కు మే 13వ తేదీన అందుబాటులో ఉంటుంది. రాత్రి 7.50 గంటలకు తిరుపతిలో బయల్దేరి తర్వాతరోజు ఉదయం 9.00 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. రేణిగుంట, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, చీరాల, తెనాలి, సత్తెనపల్లె, మిర్యాలగూడ, నల్గొండ, మౌలాలి స్టేషన్లలో ఆగుతుంది. ఈ రైళ్లతోపాటు మరికొన్ని ప్రత్యేక రైళ్లను కూడా అధికారులు ప్రకటించారు. నెంబర్ 07009 రైలు మే 10వ తేదీన మచిలీపట్నం నుంచి సికింద్రాబాద్‌కు అందుబాటులో ఉంటుంది. మే 11న నెంబర్ 07250 రైలు సికింద్రాబాద్ నుంచి కాకినాడ టౌన్‌కు అందుబాటులో ఉంటుంది. మే 13వ తేదీన నెంబర్ 07057 రైలు కాకినాడ టౌన్ నుంచి సికింద్రాబాద్‌కు అందుబాటులో ఉంటుంది.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

# No rape on false promise if woman already married: Supreme court



NEW DELHI (ROYAL JOURNALISM): The Supreme Court has held that a rape case on the false pretext to marry cannot be prosecuted by a married woman involved in a consensual relationship without getting a divorce.A bench headed by justice CT Ravikumar quashed a rape case against the accused, whose identity was not revealed, and set aside an August 1, 2022 Madhya Pradesh high court order that refused to scrap the case registered against him at a Mahila police station in Satna on December 11, 2020.The decision of the court came in a peculiar set of facts where the accused had a physical relationship with his landlady, who was 10 years older than him, and even solemnised their marriage at a temple in January 2019 under the impression that she had divorced her earlier husband. Though they were in a relationship since 2017, the two began to live together after their informal marriage in the same house where the woman was staying with her parents and a teenage daughter from the first marriage.Things took a turn after the accused refused a court marriage, leading to the woman filing a criminal case against him under Section 376(2)(n) of the Indian Penal Code (IPC). This section prescribes punishment for a person who "commits rape repeatedly on the same woman", and the minimum sentence is 10 years in prison extending up to a life term.The petition, on behalf of the accused, was filed by lawyer Ashwani Kumar Dubey.The bench, also comprising justice Rajesh Bindal, noted that contrary to the woman's claim in the FIR that she got a divorce from her husband on December 10, 2018, the original record proved that the decree of divorce by mutual consent was dated January 13, 2021. This showed that she was in a relationship with the accused even when her earlier marriage was subsisting.Justice Bindal, writing the judgment for the bench, said, "It is not a case where the complainant (woman) was of an immature age who could not foresee her welfare and take right decision. She was a grown up lady about 10 years elder to the appellant. She was mature and intelligent enough to understand the consequences of the moral and immoral acts for which she consented during subsistence of her earlier marriage."The court added: "In fact, it was a case of betraying her husband."During arguments, it was established that the accused who was a tenant at the complainant's property had to shift in 2018 to Maharashtra for his job. He used to come and stay with her family, and the court found evidence to show that they were living as husband and wife. The accused took an insurance policy where he named the complainant as a nominee, and took care of the daughter of the complainant. He also advanced a loan of ?1 lakh to the complainant that was not returned to him."From the contents of the complaint, on the basis of which FIR was got registered and the statement got recorded by the complainant, it is evident that there was no promise to marry initially when the relations between the parties started in the year 2017. In any case, even on the dates when the complainant alleges that the parties had physical relations, she was already married," the court said."For the reasons mentioned above, the order passed by the High Court (on August 1, 2022) is set aside. FIR No 52 dated December 10, 2020, registered under Section 376(2)(n) and 506 IPC at Police Station, Mahila Thana, District Satna (MP) and all subsequent proceedings thereto are quashed," the judgment held.Last year, the top court decided a case on a set of similar facts in Naim Ahamed v State of NCT, where rape charges were set aside on identical grounds. In that case, the complainant was a married woman with three children. She alleged rape on false promise of marriage five years after she began to cohabit with the accused, and had a child from this relationship without obtaining a divorce in her earlier marriage. The court held that it could not be said that the woman had given her consent for a sexual relationship under any misconception.

# A Look At Congress Leaders Who Have Opted Out Of Lok Sabha Contest, Some Are Gandhi Family Loyalists

New Delhi: Some of the biggest names in the Congress party - known to be loyalists of the Gandhi family - are shying away from the Lok Sabha elections, Times Now has learnt.They include Congress chief Mallikarjun Kharge and former Madhya Pradesh Chief Ministers Kamal Nath and Digvijaya Singh, sources said.Mallikarjun Kharge, the highest office bearer of the party, has cited his responsibility as the party President for opting out of the poll contest.Kamal Nath, a two-time Chief Minister, has announced that his son and sitting MP, Nakul Nath, will contest the elections. Kamal Nath was earlier in the news over reports of plans to switch over to the BJP. He has, however, denied any such plans.Digvijaya Singh - a senior leader and Ex-General Secretary of the Congress - has cited his membership of the Rajya Sabha for not contesting the polls.Former Rajasthan Chief Minister Ashok Gehlot has said that he wants to focus on Rajasthan assembly. Another key leader in the state, Sachin Pilot, has also reportedly cited his commitments to the people in his



constituency as the reason for not contesting the national polls.TS Singh Deo, the Deputy Chief Minister in Chhattisgarh, has also opted out citing the poor health of his wife.Former Minister Salman Khurshid, it is learnt, is upset at the Congress giving away Farrukhabad to Samajwadi Party as part of seat-sharing in Uttar Pradesh. Congress leaders in the south have also requested the party not to consider them for the national polls.Krishna Byre Gowda, the Congress MLA in Karnataka, has reportedly told the party that he wants to focus on state assembly. Gowda's party colleague and fellow MLA KH Muniyappa has also expressed interest to remain focussed on the state, sources said.

# London High Court orders Nirav Modi to pay Bank of India $8 million

NEW DELHI (ROYAL JOURNALISM): The High Court in London on Friday gave a summary judgment against jailed diamantaire Nirav Modi asking him to pay $ 8 million to Bank of India.A summary judgement is one where one of the parties is not present in court or the court sees no merit in their case. The Bank of India had filed an application in the High Court in London to recover $ 8 million from Modi's Dubai-based company Firestar Diamond FZE. Friday's judgment allows the bank to start the recovery process from the Dubai entity and to auction Modi's properties and assets anywhere in the world. Nirav Modi is, at present, lodged in Thameside prison in the UK.Tom Beasley, the barrister representing BOI,



and instructed by solicitor Milan Kapadia of Royds Withy King, impressed upon the judge that Nirav Modi had no prospect of success and that there was no need for the case to go to trial. The outstanding amount stemmed from the credit facility which the bank had with Nirav Modi. The judgment of US$ 8 million includes $4 million in principal and another $4 million in interest.BOI had extended credit worth $9 million to Nirav Modi's Firestar but when the bank demanded repayment in 2018, he was unable to honour the commitment. As Firestar Diamond FZE is based in Dubai, a summary judgment from the UK court is more readily enforceable there. Modi was the chief executive officer of Firestar FZE and was also the guarantor. The court was also told, "Nirav Modi has filed a defence to the claim and his solicitors were served with a copy of the present application but have not responded to the same." Judge Jonathan Klein then concluded that even though Modi is in prison he was given the opportunity to fight the claim brought by Bank of India."We are content with the judgment and look forward the next steps," said BOI solicitor Milan Kapadia. Modi has also not yet settled his legal bills for his extradition case which he lost. He has been appearing in Barkingside Magistrates' court in London for non-payment of over £150,000 in legal cost. He told the magistrate that he does not have access to any funds as the Indian government has frozen all his assets. He told the magistrate that he would make monthly payments towards the unpaid legal costs by borrowing money from friends and relatives.

# Exodus from Madhya Pradesh Congress as ex-Union Minister, leaders join BJP

NEW DELHI (ROYAL JOURNALISM): Former Union Minister and Congress leader Suresh Pachouri and former MP Gajendra Singh Rajukhedi joined the BJP on Saturday. Former Chief Minister Shivraj Singh Chouhan was also present at the event.Pachouri, speaking to the media after joining the BJP, said, "When I joined politics, I aimed to serve the nation. The goal of independent India was to form a casteless and classless society. In the last few weeks, the decisions being taken by Congress have been heartbreaking.""The language that they used to reject Lord Ram's Pran Pratishtha ceremony was disappointing," he added."We accepted the Supreme Court's decision, so what was the need to reject the Pran Pratishta invitation? The political and religious decisions that were being taken by the Congress were agitating," Pachouri told media."I have joined the BJP without any conditions," he said.Others set to join the BJP include former MLAs Sanjay Shukla, Vishal Patel, former MLA from Piparia Arjun Palia, and former state NSUI president Atul Sharma.Alok Chansoria from Jabalpur, former Bhopal Congress president Kailash Sharma, Yogesh Sharma, and Yogeshwar Sharma, were also believed to be joining the BJP soon.Welcoming Pachouri to the party, Chouhan, while speaking to reporters said, "Rahul Gandhi will breathe only after finishing the Congress completely, as suggested by Mahatma Gandhi. All good leaders of the Congress are tired of the party's leadership which is directionless.""Congress is on the verge of extinction," the former Chief Minister said.Also speaking to reporters, Madhya Pradesh BJP president VD Sharma said, "Former Union Minister



రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# AI needs so much power that old coal plants are sticking around

NEW DELHI (ROYAL JOURNALISM): In a 30-square-mile patch of northern Virginia that's been dubbed "data center alley," the boom in artificial intelligence is turbocharging electricity use.Struggling to keep up, the power company that serves the area temporarily paused new data center connections at one point in 2022. Virginia's environmental regulators considered a plan to allow data centers to run diesel generators during power shortages, but backed off after it drew strong community opposition.In the Kansas City area, a data center along with a factory for electric-vehicle batteries that are under construction will need so much energy the local provider put off plans to close a coal-fired power plant.This is how it is in much of the US, where electric utilities and regulators have been caught off guard by the biggest jump in demand in a generation. One of the things they didn't properly plan for is AI, an immensely power-hungry technology that uses specialized microchips to process mountains of data. Electricity consumption at US data centers alone is poised to triple from 2022 levels, to as much as 390 terawatt hours by the end of the decade, according to Boston Consulting Group. That's equal to about 7.5 per cent of the nation's projected electricity demand. "We do need way more energy in the world than we thought we needed before," Sam Altman, chief executive officer of OpenAI, whose ChatGPT tool has become a global phenomenon, said at the World Economic Forum in Davos, Switzerland last week. "We still don't appreciate the energy needs of this technology."For decades, US electricity demand rose by less than 1 per cent annually. But utilities and grid operators have doubled their annual forecasts for the next five years to about 1.5 per cent, according to Grid Strategies, a consulting firm that based its analysis on regulatory filings. That's the highest since the 1990s, before the US stepped up efforts to make homes and businesses more energy efficientIt's not just the explosion in data centers that has power companies scrambling to revise their projections. The Biden administration's drive to seed the country with new factories that make electric cars, batteries and semiconductors is straining the nation's already stressed electricity grid. What's often referred to as the biggest machine in the world is in reality a patchwork of regional networks with not enough transmission lines in



places, complicating the job of bringing in new power from wind and solar farms.To cope with the surge, some power companies are reconsidering plans to mothball plants that burn fossil fuels, while a few have petitioned regulators for permission to build new gas-powered ones. That means President Joe Biden's push to bolster environmentally friendly industries could end up contributing to an increase in emissions, at least in the near term.Unless utilities start to boost generation and make it easier for independent wind and solar farms to connect to their transmission lines, the situation could get dire, says Ari Peskoe, director of the Electricity Law Initiative at Harvard Law School. "New loads are delayed, factories can't come online, our economic growth potential is diminished," he says. "The worst-case scenario is utilities don't adapt and keep old fossil-fuel capacity online and they don't evolve past that."Rob Gramlich, founder of Grid Strategies, says that based on his firm's projections for peak usage during the summer months, the US could soon be facing a future of rolling blackouts if infrastructure improvements keep getting delayed. "That's the ultimate concern everybody has: that we'll be short on power," he says. At least $20 billion annually needs to be invested in new long-distance transmission lines, but virtually nothing is being spent on them now, he adds.In Virginia, which bills itself as the world's biggest hub for data centers, about 80 facilities have opened in Loudoun County since 2019 as the pandemic accelerated the shift online for shopping, office work, doctor visits and more. Electricity demand was so great that Dominion Energy Inc. was forced to halt connections to new data centers for about three months in 2022. That same year, the head of data center company Digital Realty said on an earnings call that Dominion had warned its big customers about a "pinch point" that could prevent it from supplying new projects until 2026.A Dominion representative says this is inaccurate. The pause on new data center connections lasted just a few months, affected only a small area of Loudoun County and had no impact on customers outside of "data center alley," spokesperson Aaron Ruby said in an email. "After accelerating several new transmission projects, we were able to fully resume service connections and have since connected 27 new data centers in eastern Loudoun."Dominion says it expects demand in its service territory to grow by nearly 5 per cent annually over the next 15 years, which would almost double the total amount of electricity it generates and sells. To prepare, the company is building the biggest offshore wind farm in the US some 25 miles off Virginia Beach and is adding solar energy and battery storage. It has also proposed investing in new gas generation and is weighing whether to delay retiring some natural gas plants and one large coal plant.Utilities are having to contend with other power hogs, besides data centers. There's about $465 billion worth of semiconductor, EV and battery factories announced since Biden took office, according to White House data, many of them spurred by laws Congress passed in 2022 that give incentives to invest in clean tech and chip fabs.In Kansas City, construction is underway on a data center run by Meta Platforms Inc., while on the city's outskirts, Panasonic Holdings Corp. is building a factory where energy-intensive robots will help assemble EV batteries. Both projects, as well as overall economic development in the region, are fueling some of the "most robust electricity demand growth in decades," said David Campbell, chief executive officer of Evergy, the utility that serves the area, in a June 15 press release. In the same communication, the company said it would delay retiring a coal plant that's been operational since the 1960s by five years, to 2028.Soaring electricity demand is slowing the closure of coal plants elsewhere. Almost two dozen facilities from Kentucky to North Dakota that were set to retire between 2022 and 2028 have been delayed, according to America's Power, a coal-power trade group.Many tech companies and clean tech manufacturers prefer their plants to be powered exclusively by renewable energy. But those aspirations are running up against reality, says Mark Nelson, managing director of energy consultancy Radiant Energy Group: "Factories say, 'We want clean energy. At this point we'll take anything.'?"Microsoft working on new AI Chatbot for systems with bare minimum hardwareSome corporations are now being forced to consider locations they had initially overlooked to secure energy within the timeframe they need, such as rural areas in Mississippi, says Didi Caldwell, who's spent more than two decades helping companies find sites for their facilities and runs a consulting firm in South Carolina.In Arizona, historic demand prompted the state's largest utility to temporarily stop accepting new business in the fall from very large data centers that need power around the clock, according to people with knowledge of the matter. Arizona Public Service needed to do in-depth studies on things such as how many transmission lines are needed and where substations will be located before signing contracts, one of the people said."The number and the size of requests kept coming," says Tony Tewelis, who works in APS's transmission and distribution group, adding that some customers had asked for almost 2 gigawatts of power. "We wanted to make sure that we did our due diligence before we said yes." APS says it will roll out a new process this year where it will perform case-by-case studies before taking on very large data centers as customers.Other parts of the world are also seeing big increases in power demand. China's electricity need is forecast to grow about 6 per cent this year, driven by the manufacturing of things like EVs and solar equipment; in India it's set to almost double in the decade through to 2032. And London's aging electricity grid is struggling to add more data centers.A big power company with operations in six states, Duke Energy has seen unprecedented demand growth, spurred by data centers, factories and EVs-including both manufacturing and charging. It plans to ask regulators for permission to build more gas-fired and solar power projects by the early 2030s. But Glen Snider, who heads resource planning, warns that even with that additional capacity, the company might have to keep some customers waiting."There's not an infinite ability for resources to be added to the grid," he says. "So if growth accelerated even further, we might have to delay the timing at which new large loads are added." -With Rachel Morison, David Stringer and Lou Del Bello

## NEP puts adequate emphasis on bridging digital divide, says President Murmu

President Droupadi Murmu recently stated that the recently introduced National Education Policy places significant emphasis on narrowing the digital divide and establishing a standardised educational framework for the benefit of underprivileged students.President Murmu delivered these comments during her speech on the eve of the 75th Republic Day. The President conveyed these remarks during her speech on the eve of the 75th Republic Day."The National Education Policy gives adequate thrust to bridge the digital divide and create a uniform educational structure for the benefit of the underprivileged students," says President Droupadi Murmu.In 2020, the National Education Policy (NEP) was introduced, superseding the 1986 National Policy on Education. Advocating for an expanded reach of the Right to Education (RTE) Act, the new policy proposes its extension to encompass all schools, spanning from pre-school to standard 12, in contrast to the existing Class 1-8 coverage.Additionally,

# Pakistan epicentre of terrorism, illegal transnational activities, says MEA

NEW DELHI (ROYAL JOURNALISM): The Union Ministry of External Affairs on January 25 said Pakistan's recent remarks on India are an attempt at "peddling false and malicious anti-India propaganda" .Responding to media queries regarding remarks made by the Pakistan Foreign Ministry, the MEA's official spokesperson Randhir Jaiswal said: "We have seen media reports regarding certain remarks by Pakistan Foreign Secretary. It is Pakistan's latest attempt at peddling false and malicious anti-India propaganda."Jaiswal added, "As the world knows, Pakistan has long been the epicentre of terrorism, organised crime, and illegal transnational activities. India and many other countries have publicly warned Pakistan cautioning that it would be consumed by its own culture of terror and violence. Pakistan will reap what it sows. To blame others for its own misdeeds can neither be a justification nor a solution."The MEA response comes on the heels of Pakistan's allegations that it has 'credible evidence' of links between Indian agents and the assassination of two Pakistani terrorists associated with the Jaish-e-Mohammed and the Lashkar-e-Taiba in Sialkot and Rawalkot last year.India was carrying out extra-territorial and extra-judicial killings inside Pakistan, the Islamic nation's Foreign Secretary Muhammad Syrus Sajjad Qazi al-



leged at a press conference held earlier on January 25."Indian agents used technology and safe havens on foreign soil to commit assassinations in Pakistan. They recruited, financed, and supported criminals, terrorists, and unsuspecting

రాయల్ సినిమా

Dolby ATMOS

రాయల్ స్పోర్ట్స్

# కుందాపురం నుంచే కాంతార ఆట

'కాంతార' కి ప్రీక్వెల్ గా 'కాంతార-1' రెడీ అవుతోన్న సంగతి తెలిసిందే. మొదటి భాగం రిలీజ్ అయిన దగ్గర నుంచి రిషబ్ శెట్టి అండ్ కో స్క్రిప్ట్ పనుల్లోనే తలమునకలై ఉన్నారు. హొంబలే ఫిల్మ్స్ పాన్ ఇండియాలో భారీ బడ్జెట్ తో నిర్మించడనికి ముందుకు రావడంతో స్క్రిప్ట్ పై మరింత గ్రౌండ్ వర్క్ చేస్తున్నారు. తాజాగా స్క్రిప్ట్ లాక్ అవ్వడంతో రెగ్యులర్ షూటింగ్ కి వెళ్లడానికి రెడీ అవుతున్నట్లు చిత్ర వర్గా లనుంచి తెలుస్తోంది. ప్రీ ప్రొడక్షన్ పనులు ముగింపు దశకు చేరుకున్నాయి.వచ్చే వారం నుంచి మొదటి షెడ్యూల్ షూటింగ్ కి రంగం సిద్ధం చేస్తున్నారు. అందుకోసం ఇప్పటికే కుందాపురంలో భారీ సెట్ నిర్మించారు.

కుందాపురంతో పాటు చుట్టు పక్క ఫారెస్ట్ ఏరియాలోనూ షూటింగ్ చేయనున్నారు. నైట్ సన్నివేశాల చిత్రీకరణ అంతా అక్కడే ఉంటుందని సమాచారం. సినిమాలో ఆసన్నివేశాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని అంటున్నారు. 20 రోజుల పాటు అక్కడే కీలక సన్నివేశాలు చిత్రీకరించనున్నారుట.ప్రస్తుతం ఈ సినిమా కోసం రిషబ్ శెట్టితో పాటు మరికొంత మంది నటులు కళరిపయట్టు..గుర్రపుస్వారీ కి సంబంధించి కఠినమైన శిక్షణ తీసుకుంటున్నారు.

# రౌడీతో దిల్ రాజు 'రూరల్ యాక్షన్ డ్రామా'



రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ ఇటీవల 'ఫ్యామిలీ స్టార్' సినిమాతో ప్రేక్షకుల ముందుకి వచ్చిన సంగతి తెలిసిందే. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ లో పరశురామ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ ఆశించిన కమర్షియల్ సక్సెస్ అందుకోలేకపోయింది. అయితే ఈ రిజల్ట్ ను ఏమాత్రం పట్టించుకోని విజయ్.. దిల్ రాజు ప్రొడక్షన్ లో మరో మూవీ చేయడానికి రెడీ అయ్యారు. ఈ క్రమంలో తాజాగా తన అప్ కమింగ్ ప్రాజెక్ట్ ను అధికారికంగా ప్రకటించారు.విజయ్ దేవరకొండ హీరోగా దిల్ రాజు - శిరీష్ నిర్మాణంలో తెరకెక్కనున్న చిత్రాన్ని #SVC59 అనే వర్కింగ్ టైటిల్ తో ఈరోజు శనివారం అఫిషియల్ గా అనౌన్స్ చేసారు. ఇది శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ లో రూపొందే 59వ సినిమా. 'రాజావారు రాణిగారు' ఫేమ్ రవి కిరణ్ కోలా ఈ చిత్రానికి దర్శకత్వం వహించనున్నారు. ఇదొక లార్జర్ దెన్ లైఫ్ రూరల్ యాక్షన్ డ్రామా అని మేకర్స్ పేర్కొన్నారు. మే 9న విజయ్ దేవరకొండ పుట్టిన రోజున సందర్భంగా మరిన్ని అప్డేట్స్ రాబోతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విజయ్, దిల్ రాజు, రవి కిరణ్ కలిసి దిగిన ఫోటోను సోషల్ మీడియాలో పంచుకున్నారు.నిజానికి రవి కిరణ్ కోలాతో సినిమా చేయనున్నట్లు గతేడాది సెప్టెంబర్ లోనే ప్రకటించారు నిర్మాత దిల్ రాజు. ఇందులో విజయ్ దేవరకొండ హీరోగా నటించే అవకాశాలు ఉన్నాయని అప్పుడే వార్తలు వచ్చాయి. వాటిని నిజం చేస్తూ ఇప్పుడు విజయ్ - రవి కిరణ్ కాంబినేషన్ లో చిత్రాన్ని మేకర్స్ ప్రకటించారు. పాన్ ఇండియా వైడ్ గా భారీ స్థాయిలో రూపొందించనున్నారు. 'రాజావారు రాణిగారు' వంటి ఫీల్ గుడ్ లవ్ స్టోరీతో అందరి దృష్టిని ఆకర్షించిన యాంగ్ డైరెక్టర్.. ఈసారి పొలిటికల్ బ్యాక్ డ్రాప్ లో రూరల్ మాస్ యాక్షన్ డ్రామాని అందించబోతున్నట్లు తెలుస్తోంది.ఓ భారీ పరాజయం తర్వాత వెంటనే ఓ పాన్ ఇండియా ప్రాజెక్ట్ కోసం విజయ్ దేవరకొండ - దిల్ రాజు మరోసారి చేతులు కలపడం విశేషమనే చెప్పాలి. 'ఫ్యామిలీ స్టార్' సినిమాతో నిరాశ పరిచిన దర్శక హీరోలు.. #SVC59 మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ కొట్టాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. సినిమా టైటిల్ తో పాటుగా ఈ క్రేజీ ప్రాజెక్ట్ లో భాగమయ్యే నటీనటులు, సాంకేతిక నిపుణులు వంటి ఇతర వివరాలు మే 9న వెల్లడయ్యే అవకాశం ఉంది.ఇదిలా ఉంటే చాలా కాలంగా సరైన సక్సెస్ కోసం ఎదురు చూస్తున్న విజయ్ దేవరకొండ.. ప్రస్తుతం గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో ఓ స్పై యాక్షన్ థ్రిల్లర్ లో నటిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ 4 సినిమాస్ బ్యానర్స్ పై సూర్యదేవర నాగవంశీ - సాయి సౌజన్య ఈ సినిమాని నిర్మిస్తున్నారు. ఇందులో విజయ్ పోలీస్ గా కనిపించనున్నారు. భారీ అంచనాల నడుమ తెరకెక్కుతున్న ఈ సినిమాతో పాటుగా రవి కిరణ్ కోలా చిత్రాన్ని కూడా పూర్తి చేసేలా వీడీ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది.

# 'ప్రసన్న వదనం' మూవీ రివ్యూ




**నటీనటులు: సుహాస్-పాయల్ రాధాకృష్ణ-రాశి సింగ్-నితిన్ ప్రసన్న-నందు-వైవా హర్ష తదితరులు**
**సంగీతం: విజయ్ బుల్గానిన్**
**ఛాయాగ్రహణం: ఎస్.చంద్రశేఖరన్**
**నిర్మాత: మణికంఠ**
**రచన-దర్శకత్వం: అర్జున్ వైకే**

**మంచి కంటెంట్ ఉన్న సినిమాలు చేస్తూ నటుడిగానే కాక హీరోగా మంచి పేరు సంపాదించాడు సుహాస్. ఇప్పుడు అతడి నుంచి వచ్చిన 'ప్రసన్న వదనం' కూడా ప్రోమోలతో ప్రేక్షకుల్లో ప్రత్యేక ఆసక్తి రేకెత్తించింది. ఈ రోజే ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్ర విశేషాలేంటో చూద్దాం పదండి.**

**కథ:** సూర్య (సుహాస్) ఒక రేడియో కంపెనీలో ఆర్జే. ఓ ప్రమాదంలో తల్లిదండ్రులు కోల్పోయి.. తనూ తీవ్రంగా గాయపడ్డ సూర్యకు ఒక విచిత్రమైన ఆరోగ్య సమస్య తలెత్తుతుంది. అతను ఏ ముఖాన్నీ గుర్తు పట్టలేడు. అలాగే ఏ వాయిస్ కూడా గుర్తించలేడు. కానీ ఈ సమస్య తన క్లోజ్ ఫ్రెండ్ తప్ప ఎవరికీ తెలియకుండా జాగ్రత్త పడుతుంటాడు. సూర్య జీవితంలోకి అనుకోకుండా వచ్చిన ఆద్య (పాయల్ రాధాకృష్ణ) తనను ఇష్టపడడమే కాక అతడి సమస్యను కూడా అర్థం చేసుకుంటుంది. ఇలా సాఫీగా జీవితం సాగిపోతున్న సమయంలో సూర్య ఒక హత్యను కళ్లారా చూస్తాడు. దాని గురించి కంప్లైంట్ చేయడానికి పోలీస్ స్టేషన్ కు వెళ్లాక అతను పెద్ద సమస్యలో చిక్కుకుంటాడు. ఆ సమస్యేంటి.. దాన్నుంచి సూర్య బయటపడ్డాడా లేదా అన్నది మిగతా కథ.

**కథనం-విశ్లేషణ:** రొటీన్ సినిమాల వరదలో ఏదైనా కొత్త ఐడియాతో ఓ టీజరో.. ట్రైలరో కనిపిస్తే ప్రేక్షకులు ఎంతో ఆశగా ఆ సినిమా వైపు చూస్తారు. కానీ ఐడియా వరకు ఎగ్జైటింగ్ గా అనిపించినా.. దాన్ని రెండు రెండున్నర గంటల సినిమాగా మలిచే క్రమంలో తడబడే దర్శకులే ఎక్కువ. ఐతే సుకుమార్ శిష్యుడు అర్జున్ వైకే మాత్రం ఓ కొత్త ఐడియా చుట్టూ ఇంట్రెస్టింగ్ థ్రిల్లర్ స్క్రీన్ ప్లే అల్లి రెండున్నర గంటలు ప్రేక్షకులను కూర్చోబెట్టడంలో విజయవంతం అయ్యాడు. ముఖాలు-గొంతులు గుర్తు పట్టలేని హీరో.. ఒక హత్య కేసులో చిక్కుకుపోయి దాన్నుంచి ఎలా బయటపడ్డాడన్న ఇంట్రెస్టింగ్ ఐడియాతో తెరకెక్కిన సినిమా ఇది. భలే భలే మగాడివోయ్.. మహానుభావుడు లాంటి సినిమాల్లో హీరోకు ఒక లోపం ఉండడం.. దాని వల్ల తలెత్తే ఇబ్బందుల చుట్టూ కామెడీ చూశాం. కానీ 'ప్రసన్న వదనం'లో హీరో సమస్యను కామెడీ కోసం కాకుండా థ్రిల్ పంచడానికి ఉపయోగించుకున్నాడు దర్శకుడు. హీరో పాత్రకు సంబంధించిన లోపం అన్నది కొత్తది కావడం వల్ల.. దాన్ని అనుసరించే సాగే సన్నివేశాలు కూడా కొత్తగా అనిపిస్తాయి. ఈ పాయింట్ చుట్టూ ఎప్పుడూ చూసే ఒక టెంప్లేట్ మర్డర్ మిస్టరీని బోర్ కొట్టకుండా నడిపించగలిగాడు దర్శకుడు. మరీ వావ్ అనుకునే స్థాయిలో లేకపోయినా.. ఆరంభం నుంచి చివరి వరకు ప్రేక్షకులను కుదురుగా కూర్చోబెట్టడంలో మాత్రం 'ప్రసన్న వదనం' సక్సెస్ అయింది.

'ప్రసన్న వదనం' ట్రైలర్ లో అందరినీ ఆకర్షించిన అంశం.. హీరోకు ఉన్న లోపమే. తనతోనే కలిసి ఉండే వ్యక్తుల ముఖాలు.. గొంతు కూడా గుర్తు పట్టలేని హీరో పాత్ర సినిమాను డ్రైవ్ చేస్తుంది. నిజంగా ఇలాంటి మెడికల్ ప్రాబ్లం ఒకటి ఉందో లేదో కానీ.. ఆ పాయింట్ ఎంచుకోవడం ద్వారా ప్రేక్షకులు ఆరంభం నుంచే సినిమాలో లీనమయ్యేలా చేయగలిగాడు కొత్త దర్శకుడు అర్జున్ వైకే. తన సమస్యను దాచి పెట్టి హీరో రోజువారీ కార్యకలాపాల్లో ఎలా నెట్టుకొస్తాడన్నది ఆసక్తికరంగా చూపించారు. హీరోయిన్ తో రొమాంటిక్ ట్రాక్ కూడా దీని వల్ల ఆసక్తికరంగా తయారైంది. కథానాయికకు పదే పదే హీరో ఎదురుపడడం కొంచెం సినిమాటిగ్గా అనిపించినా.. ఆమెను గుర్తు పట్టకుండా వేర్వేరు వ్యక్తులుగా భావిస్తూ తనతో వేర్వేరు సందర్భాల్లో వేర్వేరు రకాలుగా మాట్లాడ్డం ఫన్నీగా అనిపిస్తుంది. కొంచెం ఫన్.. కొంచెం రొమాన్సుతో తొలి గంట సినిమా సాఫీగా సాగిపోతుంది. ఆ తర్వాత సినిమా క్రైమ్ థ్రిల్లర్ గా రూపాంతరం చెందుతుంది. సాధ్యమైనంత మేర ఉత్కంఠ రేకెత్తించేలాగే ఈ ట్రాక్ ను కూడా నడిపించాడు దర్శకుడు. అసలు విలన్ ఎవరు అన్నది చివరి వరకు దాచి పెట్టకుండా మధ్యలోనే ట్విస్ట్ రివీల్ చేయడంతో అక్కడ ప్రేక్షకులు థ్రిల్ ఫీలవుతారు. ఇక హీరోను ఇరికించడానికి విలన్ వేసే ఎత్తుగడలు.. దీనికి తోడు తన సమస్య వల్ల హీరో అంతకంతకూ చిక్కుకపోవడంతో అతనీ చిక్కుముడి నుంచి ఎలా బయటపడతాడనే ఆసక్తి కలుగుతుంది. కానీ ఇక్కడ్నుంచి కథ ముందుకు సాగడంలో ఒడుదొడుకులు కనిపిస్తాయి. థ్రిల్లర్ సినిమాల్లో ఉండాల్సిన వేగం ద్వితీయార్థంలో మిస్సయింది. హీరోకు విలన్లు వేసిన చిక్కుముడి పకడ్బందీగా అనిపించినా.. దాన్నుంచి అతను బయటపడే క్రమం అంత ఆసక్తికరంగా అనిపించదు. లూజ్ ఎండ్స్ చాలా కనిపిస్తాయి. చాలా సింపుల్ గా ఒక్కో సమస్యను సాల్వ్ చేసుకుంటూ వెళ్లిపోతాడు హీరో. దర్శకుడు అంతకుముందు వరకు చూపించిన బిగి.. తర్వాత మిస్సయింది. కొన్ని సీన్లలో లాజిక్ కూడా కనిపించదు. హీరోయిన్ పాత్రను క్లైమాక్స్ కోసం వాడుకున్న తీరు కూడా ఏమంత ఆసక్తికరంగా అనిపించదు. ద్వితీయార్థంలో కథనంలో వేగం బాగా తగ్గిపోయి.. ఫైనల్ ట్విస్ట్ కోసం ప్రేక్షకులు చాలా సేపు ఎదురు చూడాల్సి వస్తుంది. ఆ సీక్రెట్ ఏంటో తెలిసిపోయాక క్లైమాక్స్ కూడా అనుకున్నట్లే ముగుస్తుంది. ఇక్కడ హీరోయిన్ పాత్రతో చిన్న డ్రామా ప్లే చేశారు కానీ.. అది థ్రిల్ కలిగించకపోగా.. ఫన్నీగా తయారైంది. కథ.. హీరో పాత్రలో ఉన్న కొత్తదనం-ఆసక్తి వల్ల 'ప్రసన్న వదనం' చాలా వరకు ఎంగేజ్ చేస్తుంది కానీ.. చివరికి ఒక పకడ్బందీ థ్రిల్లర్ చూసిన ఫీలింగ్ అయితే కలగదు. అలా అని ఇది బోర్ కొట్టే సినిమా కాదు. పైగా డిఫరెంట్ అటెంప్ట్ కాబట్టి కొత్త తరహా థ్రిల్లర్లు చూడాలనుకునేవారికి ఇది మంచి ఆప్షనే.

**నటీనటులు**: సుహాస్ నటనకు వంకలు పెట్టడానికి లేదు. చాలా కన్విన్సింగ్ గా తన పాత్రను పోషించాడు. పెర్ఫామెన్స్ అవసరమైన సన్నివేశాలను నిలబెట్టాడు. కొన్ని చోట్ల ఎమోషన్లు చక్కగా పలికించాడు. అన్నింటికీ మించి సినిమా సినిమాకూ కథల్లో వైవిధ్యం చూపిస్తున్నందుకు అతణ్ని అభినందించాలి. లుక్స్ పరంగా యావరేజ్ అయినా.. తన పెర్ఫామెన్స్.. స్క్రిప్ట్ సెలక్షన్ తో అతను మనసులు గెలుస్తున్నాడు. హీరోయిన్ పాయల్ రాజ్ పుత్ చూడ్డానికి బాగుంది. నటన కూడా ఓకే. ఇంకో కీలకమై లేడీ క్యారెక్టర్లో రాశి సింగ్ పర్వాలేదు. నితిన్ ప్రసన్న మరోసారి నెగెటివ్ రోల్ లో ఆకట్టుకున్నాడు. నందు పాత్ర పరిమితం. వైవా హర్ష హీరో ఫ్రెండు పాత్రలో రాణించాడు. గోపరాజు రమణ.. ఇతర నటీనటులు ఓకే.

**సాంకేతిక వర్గం:** బేబి ఫేమ్ విజయ్ బుల్గానిన్ సంగీతం ఆకట్టుకుంటుంది. రెండు పాటలు బావున్నాయి. నేపథ్య సంగీతం సినిమా నడతకు తగ్గట్లుగా సాగింది. చంద్రశేఖరన్ ఛాయాగ్రహణం కూడా బావుంది. ఒక థ్రిల్లర్ మూవీకి సరిపడా విజువల్స్ చూడొచ్చు. నిర్మాణ విలవల్లో పరిమితులు కనిపిస్తాయి. ఐతే దృష్టి ఎక్కువగా కథా కథనాల మీదే ఉంటుంది కాబట్టి పెద్ద ఇబ్బందిగా అనిపించదు. కొత్త దర్శకుడు అర్జున్ వైకే తన ప్రతిభను చాటాడు. ఇలాంటి కథతో అరంగేట్రం చెయ్యాలని అనుకోవడమే సాహసం. రిస్కీ సబ్జెక్ట్ ని ఉన్నంతలో బాగానే డీల్ చేశాడు. ద్వితీయార్థంలో ఇంకొంచెం బిగి.. వేగం ఉండుంటే ఇది పర్ఫెక్ట్ థ్రిల్లర్ అయ్యేది. అయినా సరే దర్శకుడికి మంచి మార్కులే పడతాయి

# రత్నం సార్ బ్యాక్ టు ఫ్యామ్..!



తెలుగు మరియు తమిళ సినీ ప్రేక్షకులకు ఏఎం రత్నం గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. ఎంతో మంది స్టార్స్ మరియు సూపర్ స్టార్స్ తో సినిమాలు నిర్మించిన ఏఎం రత్నం గత కొంత కాలంగా సైలెంట్ అయ్యాడు. ఆర్థిక పరమైన ఇబ్బందులు ఇతర విషయాల కారణంగా నిర్మాణంకు కొన్నాళ్లు దూరం అయ్యాడు.ఇటీవలే పవన్ కళ్యాణ్ ప్రోత్సాహంతో పాటు, సన్నిహితుల వెన్నుదన్నుతో నిర్మాణంలో రీ ఎంట్రీ ఇచ్చాడు. సినిమా రంగం పై ఏఎం రత్నంకు ఉన్న ప్రేమ అభిమానం గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఉన్నది అంతా కూడా ప్రస్తుతం పవన్ తో నిర్మిస్తున్న హరిహర వీరమల్లు సినిమా కోసం ఖర్చు చేస్తున్నాడని తెలుస్తోంది.ఏపీలో ఎన్నికల కారణంగా హరిహర వీరమల్లు సినిమా ఆలస్యం అవుతోంది. దాంతో రత్నం గారి ఆర్థిక ఇబ్బందులు మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయనే అభిప్రాయం వ్యక్తం అయ్యింది. ఇలాంటి సమయంలో ఈయన నిర్మించిన గిల్లీ సినిమా 20 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా రీ రిలీజ్ చేయడం జరిగింది.ఇప్పటి వరకు ఏ సౌత్ మూవీ కూడా రీ రిలీజ్ లో దక్కించుకోని రికార్డ్ స్థాయి వసూళ్లను గిల్లీ దక్కించుకుంది. బాక్సాఫీస్ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం ప్రకారం ఏకంగా రూ.30 కోట్ల రూపాయలను గిల్లీ మూవీ దక్కించుకుంది. దాంతో నిర్మాత ఏఎం రత్నం ఫుల్ జోష్ లో ఉన్నాడు.ఇదే సమయంలో హరిహర వీరమల్లు సినిమా పరిస్థితి ఏంటి... క్రిష్ వదిలేశాడు, పవన్ రాజకీయంగా బిజీగా ఉన్నాడు అనుకుంటున్న సమయంలో జ్యోతి కృష్ణ బాధ్యతలు చేపట్టాడు. మిగిలి ఉన్న సినిమాను జ్యోతి కృష్ణ కచ్చితంగా ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్లుగా తీస్తాడు అనేందుకు సాక్ష్యంగా తాజాగా విడుదల అయిన టీజర్ నిలిచింది.గిల్లీకి రూ.30 కోట్ల వసూళ్లు నమోదు అవ్వడం తో పాటు హరి హర వీరమల్లు టీజర్ కు మంచి రెస్పాన్స్ రావడంతో ఏఎం రత్నం నిర్మాతగా బ్యాక్ టు ఫామ్ ఖాయం అనిపిస్తుంది. అభిరుచి ఉన్న నిర్మాత అయిన రత్నం సార్ ముందు ముందు మరిన్ని సూపర్ హిట్ సినిమాలను నిర్మించాలని ప్రేక్షకులు కోరుకుంటున్నారు.

# అమెరికా జట్టులో మనోళ్లదే జోరు




డల్లాస్: టీ20 ప్రపంచకప్ కోసం శుక్రవారం ప్రకటించిన అమెరికా జట్టులో భారత సంతతి ఆటగాళ్లే ఎక్కువగా ఉన్నారు. 15 మంది ఆటగాళ్ల జాబితాలో ఏడుగురికి భారత మూలాలుండటం విశేషం.గుజరాత్ అండర్-19 జట్టుకు ఆడిన వికెట్‌కీపర్ బ్యాటర్ మోనాంక్ పటేల్ ఇప్పుడీ అమెరికా జట్టుకు కెప్టెన్. 2018-19 రంజీ ట్రోఫీ సీజన్‌లో అత్యధిక పరుగులు చేసిన మిలింద్ కుమార్ అమెరికా జట్టులో దక్కించుకున్నాడు. ఆ సీజన్‌లో సిక్కిం తరఫున 1331 పరుగులు చేసిన మిలింద్.. దేశవాళీల్లో దిల్లీ, త్రిపుర, సిక్కిం తరఫున ఆడాడు. ఐపీఎల్‌లో అప్పటి దిల్లీ డేర్‌డెవిల్స్‌తో పాటు ఆర్సీబీకి ప్రాతినిథ్యం వహించాడు. మెరుగైన అవకాశాల కోసం అతను అమెరికా వెళ్లాడు. ముంబయి మాజీ బౌలర్లు హర్మీత్ సింగ్, సౌరభ్ కూడా ఈ ప్రపంచకప్ జట్టుకు ఎంపికయ్యారు. 2012 అండర్-19 ప్రపంచకప్‌లో భారత్‌కు హర్మీత్ ఆడాడు. 2010 అండర్-19 ప్రపంచకప్‌లో కేఎల్ రాహుల్, జైదేవ్ ఉనద్కట్, మయాంక్ లాంటి ఆటగాళ్లున్న భారత జట్టులో సౌరభ్ ఉన్నాడు. అయితే 2012 అండర్-19 ప్రపంచకప్‌లో భారత్‌ను గెలిపించిన కెప్టెన్ ఉన్ముక్త్ చంద్ మాత్రం అమెరికా జట్టులో చోటు దక్కించుకోలేకపోయాడు. మరోవైపు న్యూజిలాండ్ మాజీ ఆల్‌రౌండర్ కోరె అండర్సన్ అమెరికా తరఫున ప్రపంచకప్ ఆడబోతున్నాడు. పాకిస్థాన్ సంతతి పేసర్ అలీ ఖాన్ కూడా స్థానం సొంతం చేసుకున్నాడు. జూన్ 2న ఆరంభమయ్యే ఈ పొట్టికప్‌కు వెస్టిండీస్‌తో కలిసి అమెరికా ఆతిథ్యమిస్తున్న సంగతి తెలిసిందే. భారత్, కెనడా, పాకిస్థాన్, ఐర్లాండ్‌తో కలిసి అమెరికా గ్రూప్- ఎ లో ఉంది.అమెరికా జట్టు: మోనాంక్ పటేల్ (కెప్టెన్), ఆరోన్ జోన్స్, ఆండ్రీస్ గౌస్, కోరె అండర్సన్, అలీ ఖాన్, హర్మీత్ సింగ్, జెస్సీ సింగ్, మిలింద్ కుమార్, నిసర్గ్ పటేల్, నితీశ్ కుమార్, కెంజిగె, సౌరభ్ నేత్రావల్కర్, షాడ్లీ, స్టీవెన్ టేలర్, షయాన్ జహంగీర్.

# రోహిత్‌కు ఏమైంది? ఇంపాక్ట్ ప్లేయర్‌గా రావడానికి కారణమిదే!




ఐపీఎల్‌లో ముంబయికి అయిదు టైటిళ్లు అందించిన సారథి రోహిత్ శర్మను కోల్‌కతాతో మ్యాచ్‌లో ఇంపాక్ట్ సబ్‌స్టిట్యూట్ల జాబితాలో చేర్చింది.లక్ష్య ఛేదన సమయంలో బ్యాటింగ్‌కు వచ్చిన రోహిత్ (11) కేవలం ఒక్క సిక్స్ మాత్రమే కొట్టి కుదురుకున్నట్లే కనిపించినా.. ఎక్కువసేపు నిలవలేదు. అయితే, ఇప్పటి వరకు అన్ని మ్యాచుల్లోనూ మైదానంలోకి దిగిన అతడు.. కోల్‌కతాతో పోరులో రాకపోవడంతో రోహిత్‌కు ఏమైందనే అనుమానం అభిమానుల్లో కలిగింది. అసలే ఐపీఎల్ ముగిసిన తర్వాత టీ20 ప్రపంచ కప్ ఆడాల్సి ఉంది. దీంతో ముంబయి సీనియర్ ఆటగాడు పీయూశ్ చావ్లా మ్యాచ్ అనంతరం రోహిత్ 'ఇంపాక్ట్' పాత్ర గురించి కీలక వ్యాఖ్యలు చేశాడు. "రోహిత్ తేలికపాటి వెన్ను నొప్పితో ఇబ్బంది పడుతున్నాడు. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా అతడికి విశ్రాంతి ఇవ్వాలని భావించాం. అందుకే, ఫీల్డింగ్ కోసం మైదానంలోకి దిగలేదు. బ్యాటింగ్ మాత్రమే చేశాడు. ప్రస్తుతం అతడి పరిస్థితి బాగానే ఉంది. కోల్‌కతాతో మ్యాచ్‌లో పిచ్‌ను నిందించడానికి ఏమీ లేదు. చాలా బాగుంది. కేకేఆర్ బౌలర్లు చాలా అద్భుతంగా బంతులేశారు. మనం అనుకున్న విధంగా కొన్నిసార్లు అన్నీ జరగవు. మాకు ఇది బ్యాడ్ డే. రాబోయే మ్యాచుల్లో మంచి ప్రదర్శన చేస్తామనే నమ్మకం ఉంది. ఇక నుంచి గౌరవంగా టోర్నీ నుంచి నిష్క్రమించేలా ఆడతాం. ప్లేఆఫ్స్‌కు అర్హత సాధిస్తామా? లేదా? అనే దాని గురించి ఆలోచించం. టీ20 క్రికెట్‌లో కేవలం ఒక్క దానిమీదనే ఆధారపడలేం. బ్యాటింగ్ లేదా బౌలింగ్‌తోపాటు ఫీల్డింగ్ కూడా చాలా ముఖ్యం. ప్రతి జట్టుకూ వచ్చిన అవకాశాలను కాపాడుకొని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది" అని పీయూశ్ తెలిపాడు.

**ముంబయి కథ ముగిసిందక్కడే: ఇర్ఫాన్**

"కోల్‌కతా 57/5 స్కోరుతో ఉన్నప్పుడు కోలుకొనే అవకాశం ఇచ్చిన ముంబయి తమ కథను అక్కడే ముగించేసింది. పేపర్ మీద చాలా బలంగా ఉన్న హార్దిక్ సేన మైదానంలో మాత్రం నాణ్యమైన ప్రదర్శన చేయలేకపోతోంది. హార్దిక్ పాండ్య కెప్టెన్సీపై ప్రశ్నలు తలెత్తడం సహజమే. నమన్ ధిర్‌కు వరుసగా మూడు ఓవర్లు ఇవ్వాల్సిన అవసరం లేదు. ప్రధాన బౌలర్లను రంగంలోకి దించాల్సింది. మనీశ్ పాండే, వెంకటేశ్ అయ్యర్ భాగస్వామ్యంతో కోల్‌కతా మళ్లీ రేసులోకి వచ్చింది. అసలు 150 స్కోరైనా చేయడం కష్టమని భావించిన సమయంలో 170 లక్ష్యాన్ని నిర్దేశించింది" అని భారత మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ వ్యాఖ్యానించాడు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH, EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com